APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శనివారం, 4 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 37 | పేజీలు 1 2 | వెల : 5/-

### కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక? హైకమాండ్ బిగ్ ట్విస్ట్ !!

వేడెక్కుతున్న తెలంగాణలో ఎన్నికల ఫీవర్ మొదలు

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

దీంతో, ప్రధాన పార్టీలు ఎన్నికలకు సంసిద్ధం

స్థానిక ఎన్నికల అంశంపై హైకోర్టు

ఇవ్వనున్న తీర్పు కీలకం?..




2లో..

### విజయ్ దేవరకొండ-రష్మిక
## నిశ్చితార్థం

నటుడు విజయ్ దేవరకొండ, నటి రష్మిక మందన్నా పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం వీరి నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ లోని విజయ్ స్వగృహంలో రెండు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్లు సమాచారం. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వివాహానికి ముహూర్తం కుదిరినట్లు తెలుస్తోంది.గీత గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో కలిసి నటించిన విజయ్ - రష్మిక కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై ఇద్దరు అధికారికంగా స్పందించకున్నా.. సామాజిక మాధ్యమాల్లో పంచుకునే పోస్టలతో పరోక్షంగా ఆ వార్తలకు బలాన్నిస్తూ వచ్చారు. ప్రస్తుతం వీరిద్దరూ  రాహుల్ సంకృత్యాయన్ దర్శకత్వంలో ఒక చిత్రంలో నటిస్తున్నారు.



## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు



**హైదరాబాద్,నీలగిరివార్త:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.

### దసరా అంటే అట్లుంటదేమో?మరి!
## పొట్టు పొట్టుగా తాగేశారు



### రికార్డులన్నీ బద్దలుకొట్టిన మద్యం అమ్మకాలతో దసరా ధమాకా!

- డ్రై డేనాడు కూడా కిక్  ఎక్కించిన
- దసరా!ఏరులై పారిన బీరు
- గాంధీజయంతి సందర్భంగా మద్యం తోపాటు మాంసందుకాణాలు బంద్!
- ఒకరోజు ముందుగా అక్టోబర్ 1వ తేదీనే వైన్, మాంసం షాపుల రద్దీ!
- గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం పైగా పెరిగిన మద్యం సేల్స్?
- ఈ మూడు రోజుల అమ్మకాలపై 60 నుంచి 80 శాతం గా పెరిగిన సేల్స్!

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

దసరా సందర్భంగా, తెలంగాణలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. నిన్న అక్టోబర్ రెండు గాంధీ జయంతి రోజునే దసరా పండుగ రావడంతో, లిక్కర్ సేల్స్ తగ్గుతాయేమో అనుకున్నారు. అయినా సరే ముందుగానే కొనుక్కొని పెట్టుకున్న మద్యంతో మందుబాబులు దసరా ధమాకా జరుపుకున్నారు. డబుల్ కిక్ ఇచ్చేలా సాగిన లిక్కర్ సేల్స్, డ్రై డేనాడు కూడా కిక్  ఎక్కించాయి.గాంధీ జయంతి సందర్భంగా మద్యం తోపాటు మాంసందుకాణాలు బంద్!అక్టోబర్ 2న గాంధీజయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతో పాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపుల బంద్ నేపథ్యంలో, ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల దగ్గర రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్టుల ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి కనిపించింది. ఈ క్రమంలో దసరా, గాంధీ జయంతి ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ

-మిగతా 2లో

## తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ నేత

### ప్రకటించిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

రాష్ట్రకార్యవర్గంలో 80 శాతానికిపైగా పదవులు బడుగు బలహీనవర్గాలకు నూతన కార్యవర్గ నియామకాల వివరాలు తెలిపిన అధ్యక్షురాలు రాష్ట్రఅనుబంధ విభాగాలు జిల్లాల కార్యవర్గాల జాబితా విడుదల



**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:** దసరాపండుగను పురస్కరించుకొని కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి రెండోకమిటీని ప్రకటించారు.త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుట్టబోతున్న కవిత అనూహ్యంగా రాష్ట్ర కమిటీ రెండో జాబితాను ప్రకటించారు. కవిత సామాజిక కోణంలో రాష్ట్ర కమిటీని కూర్పు చేసినట్టు స్పష్టంగా అర్థం అవుతుంది. విజయ దశమి సందర్భంగా ప్రకటించిన రెండో జాబితాలో గిరిజన నేత లకావత్ రూప్ సింగ్ నాయక్ ను తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించి సంచలనం సృష్టించారు వర్కింగ్ ప్రెసిడెంట్ తోపాటు తెలంగాణ జాగృతి రాష్ట్ర అనుబంధ విభాగాలను ప్రకటించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని కవిత పేర్కొన్నారు. జాగృతిలో కొత్త బాధ్యతలు అప్పగించిన వారు సంస్థ ఆశయాలకు అంకితమై పని చేయాలని కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. ఇక సామాజిక తెలంగాణ సాధన దిశగా అడుగులు వేస్తున్న కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి రాష్ట్రకార్యవర్గంలో 80 శాతానికిపైగా పదవులను బడుగు బలహీన వర్గాలకు కేటాయించారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్న కవిత ఈ సందర్భం గా జిల్లాల్లో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం కానున్నట్లు కవిత తెలియజేశారు.ప్రజలతో

-మిగతా 2లో



## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి పట్ల పలువురు ప్రముఖుల సంతాపం

- జూబ్లీహిల్స్ నివాసానికి పెద్దసంఖ్య లో జనం తరలి వచ్చి సంతాపం
- డిప్యూటీ సీఎంభట్టి,రాష్ట్రమంత్రులు..
- ఉత్తమ్, పొన్నంల సంతాపం
- సీపీఐ అగ్రనేత నారాయణ,సీపీఎం సాంబశివరావుల సంతాపం
- గాంధీభవన్‌లో టీపీసీసీచీఫ్ మహేశ్  గౌడ్ ఆధ్వర్యంలోఘన నివాళులు

## బీహార్‌లో గెలుపు వారిదే, తేల్చేసిన ప్రముఖసర్వే

### ఎన్డీఏలో వాట్ నెక్ట్స?

2లో

- ప్రముఖ సర్వేసంస్థ ఎస్ఏఎస్ రిపోర్ట్‌లో కీలక అంశాలు వెలుగులోకి?
- జాతీయ స్థాయిలో రాజకీయంగా సమీకరణాలు మారతాయనే చర్చ?
- మొత్తంసీట్లు 243 లోమహా ఘట్ బంధన్ కి 116 నుంచి 125 వరకు?
- తాజాసర్వేలో బీహార్ లో సీట్లు ఎన్డీఏ కూటమికి 104 నుంచి 115 దాకా?



## దత్తన్న అలయ్ బలయ్‌లో జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు



### రాజకీయాలు,కులాలు,మతాలకు అతీతంగాదత్తన్నకృషిప్రశంసనీయం

### దత్తన్నఅంటేబీజేపీనాయకుడిగానో  గవర్నర్‌గానో మాకుతెల్వదు

### తెలంగాణవాసిగా పదిమందిని కలుపుపోయేనేతగానే తెలుసు.

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:**హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా బండారు దత్తాత్రేయ కృషితో గత 20 ఏళ్లుగా అలయ్ బలయ్ అనే వేదికను ఏర్పాటు చేశారని కొనియాడారు. పండగ అంటేనే పదిమంది కలవడం, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా ఉండాలని ఆయన ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి ఈ కార్యక్రమానికి ముందుకు తీసుకెళ్తున్నందుకు శుభాకాంక్షలు చెప్పారు. దత్తన్న అంటే బీజేపీ నాయకుడిగా, గవర్నర్‌గానో మాకు తెల్వదు. మాకు దత్తన్న అంటే పక్కా తెలంగాణ వాసిగా పదిమందిని కలుపుకొని పోయే నేతగా  తెలుసన్నారు. ప్రజల సమస్యలు తీర్చడంలో దత్తాత్రేయ మాదిరి ఉండాలని తమకు చాలా చెప్పినట్లు కీలక వ్యాఖ్యలు చేశారు. అలయ్ బలయ్ ఇలాగే కొనసాగాలని కోరారు.



## విలువలతో కూడిన వృద్ధికి కేరాఫ్ తెలంగాణ రాష్ట్రం

### పెట్టుబడుల కోసం వ్యాపారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

తెలంగాణ పరిశ్రమల అభివృద్ధి కోసం జీటో కనెక్ట్ 2025 ప్రారంభం

కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్ కిషన్ రెడ్డితో కల్పిసదస్సు ప్రారంభం

**ప్రతినిధి నీలగిరివార్త :**విలువలతో కూడిన వృద్ధికి కేరాఫ్‌గా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు.  జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీటో)హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యం లో హైటెక్స్, హెచ్ఐసీసీలలో మూడు  రోజుల పాటు నిర్వహించనున్న  జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ కిషన్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం

-మిగతా 2లో

# విలువలతో కూడిన వృద్ధికి కేరాఫ్ తెలంగాణ రాష్ట్రం

-మొదటి పేజీ తరువాయి

తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధి నైతికమైనదా, సమ్మిళితమైనదా, సుస్థిరమైనదా? అని అధ్యయనం చేసిన తర్వాతే అడుగు ముందుకేస్తున్నారన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భవిష్యత్తునే తెలంగాణ నిర్మిస్తోందన్నారు. తెలంగాణ అవకాశాల ఖని అని, పరిశ్రమల ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యంత అనుకూల పరిస్థితులున్నాయని వివరించారు. ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టే ముందు ఒక్కసారి తెలంగాణలో పర్యటించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు. జైన సమాజం సేవా స్ఫూర్తిని, తెలంగాణ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్ తో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతమవుతుందన్నారు. నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కాదని, లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయడమని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జీటో హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బీఎల్ భండారీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# ..పొట్టు పొట్టుగా తాగేశారు

-మొదటి పేజీ తరువాయి

వెల్లడించింది. దసరా సందర్భంగా ఏ స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయో పరిశీలిస్తే కళ్లు బైర్లు కమ్మిన పరిస్థితి ఒకరోజు ముందుగా అక్టోబర్ 1వ తేదీనే వైన్ మాంసంషాపుల రద్దీదసరా పండుగ వేళ రూ. 698 కోట్లు లిక్కర్ వ్యాపారం జరిగినట్లు పేర్కొంటున్నారు. ఈ సారి మద్యం విక్రయాలపై నిషేధం విధించినా అమ్మకాల్లో మాత్రం ఎక్కడా తేడా రాలేదు. సెప్టెంబర్ 30, అక్టోబర్1న భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యం సేల్స్ జరగగా అక్టోబర్ 1న రూ.86 కోట్ల మద్యం సేల్స్ అయింది.. రెండు రోజుల్లో రూ. 419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. సాధారణ రోజులతో పోలిస్తే, సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. ఇక బీరు అమ్మకాలు మాత్రం ఏరులై పారింది. 3రోజుల్లో 6.71 లక్షల లిక్కర్ కేసులు, 7.22 లక్షల బీర్ కేసుల అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు.

**గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం పైగా పెరిగిన మద్యం సేల్స్?**

గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతంగా పైగా మద్యం సేల్స్ పెరిగాయి. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు గత సంవత్సరంతో పోలిస్తే ఈ దసరాకి ఏడు శాతంగా మద్యం సేల్స్ పెరిగినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు కొంత మేరకు ఊరట నిచ్చింది.

**2025 సంవత్సరంలో సెప్టెంబర్ నెలలో దసరా సందర్భంగా** రూ. 3046 కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి. 2024 సెప్టెంబర్ నెలలో రూ. 2838 కోట్ల అమ్మకాలు జరిగాయి. మొత్తంగా గత సంవత్సరంతో పోలిస్తే సేల్స్ ఏడు శాతం పెరిగినట్లు అంచనాకు వచ్చారు. 2024లో సెప్టెంబర్ నెలలో 28.81 లక్షల కేసులు ఐఎంఎల్ లిక్కర్ అమ్మకాలు జరిగాయి. 2025లో 29.92 లక్షల కేసుల లిక్కర్ అమ్మకాలు జరిగాయి. 2024 లో 39.71 లక్షల కేసుల బీర్లు అమ్మకాలు జరగగా 2025 36.46 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి.



**ఈ మూడు రోజుల అమ్మకాలపై 60 నుంచి 80 శాతంగా పెరిగిన సేల్స్!**

ఈ సంవత్సరం సెప్టెంబర్ 29న రూ.278 కోట్లు. సెప్టెంబర్ 30న రూ.333 కోట్లు. అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల అమ్మకాలు జరిగాయి.గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు రోజుల అమ్మకాలపై 60 నుంచి 80 శాతంగా పెరిగాయి.

# దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

## రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి పట్ల పలువురు ప్రముఖుల సంతాపం

- జూబ్లీహిల్స్ నివాసానికి పెద్దసంఖ్య లో జనం తరలి వచ్చి సంతాపం
- డిప్యూటీ సీఎంభట్టి,రాష్ట్రమంత్రులు..
- ఉత్తమ్ పొన్నంల సంతాపం
- సీపీఐ అగ్రనేత నారాయణ,సీపీఎం సాంబశివరావుల సంతాపం
- గాంధీభవన్ లో టీపీసీసీచీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలోఘన నివాళులు

**నీలగిరివార్త:** మాజీ మంత్రి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి పట్ల పలువురు సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తుంగతుర్తిలో 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రను ప్రశంసించారు. సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లి సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీపీఐ అగ్రనేత నారాయణ,సీపీఎం సాంబశివరావు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, సంకినేని వెంకటేశ్వరరావు, సూర్యాపేట జడ్పీ మాజీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, ఆరాధ్య ఫౌండేషన్ చైర్ పర్సన్ తాడోజు వాణి శ్రీకాంతరాజు, తదితరులు సంతాపం ప్రకటించిన వారి లో ఉన్నారు.

**గాంధీభవన్ లో టీపీసీసీచీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలోఘన నివాళులు**

ఇది ఇలా ఉంటే ఇప్పటికే గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. అలాగే వివిధ రాజకీయ పక్షాల నేతలు, అధికార, ప్రతిపక్ష ప్రతినిధులు సంతాపం ప్రకటించిన వారిలో ఉన్నారు.ఇక సొంత నియోజకవర్గ మైన తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి చిత్రపటాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి సంతాపాన్ని ప్రకటించారు. ఆయన నివాసానికి పెద్ద సంఖ్యలో జనం వచ్చి వెళ్తున్నారు.

# బీహార్‌లో గెలుపు వారిదే, తేల్చేసిన ప్రముఖసర్వే

## ఎన్డీఏలో వాట్ నెక్స్ట్?

- ప్రముఖ సర్వేసంస్థ ఎస్ఏఎస్ రిపోర్ట్‌లో కీలక అంశాలు వెలుగులోకి?
- జాతీయ స్థాయిలో రాజకీయంగా సమీకరణాలు మారతాయనే చర్చ?

**చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

బీహార్‌లో గెలుపుఎవరిది?ఇప్పుడు ప్రతీ చోటా జరుగుతున్న చర్చ. బీహార్ ఎన్నికల తరువాత ఎన్డీఏతో పాటుగా జాతీయస్థాయిలో రాజకీయంగా సమీకరణాలు మారుతాయనే చర్చ ఉంది. ఇదే సమయంలో బీహార్‌లో గెలుపు పైన రెండు కూటములు ధీమాతో ఉన్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏకు గెలుపు ప్రతిష్ఠాత్మకం గా మారింది. అయితే, ప్రముఖ సర్వే సంస్థ ఎస్ఏఎస్ రిపోర్ట్‌లో కీలక అంశాలు వెలుగు లోకి వచ్చాయి. పబ్లిక్ మూడ్‌తో పాటుగా పార్టీల బలాబ లాలను వెల్లడించింది. బీహార్ అసెంబ్లీకి ఈ వారంలోనే షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే బీహార్ లో ప్రచారం తారా స్థాయికి చేరింది. ఎన్డీఏ - ఆర్జేడీ కాంగ్రెస్ వామపక్షాల మహా ఘట్ బంధన్ ల మధ్య పోటీ కొనసాగుతోంది. ఈ సంస్థ ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 15 మధ్య కాలంలో ఈ సర్వే చేసింది. ఆ సమయంలో ఎన్డీయే కూటమికి 125 సీట్లు మహా ఘట్ బంధన్ కి 110 సీట్లు వస్తాయని అంచనా కట్టారు. కానీ సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 2 వరకూ నిర్వహించిన తాజా విడత ప్రీ పోల్ సర్వేలోమహా ఘట్ బంధన్ పరిస్థితి మెరుగుపడినట్లు గుర్తించారు. తాజాగా చేసిన సర్వేలో బీహార్ లో సీట్లు 243 ఉంటే అందులో ఎన్డీయే కూటమికి 104 నుంచి 115 దాకా వస్తాయని తాజాగా ఎస్ఏఎస్ సంస్థ చేసిన సర్వేలో వెల్లడైంది.కాగా, మహా ఘట్ బంధన్ కి 116 నుంచి 125గా వస్తాయని తేలింది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ జన్ సూరజ్ పార్టీకి 11 నుంచి 14 దక్కుతాయని తేలింది.ఇతరులకు ఏడునుంచి తొమ్మిదిసీట్లు వస్తాయని అంచనాలువెల్లడించారు .రాష్ట్రంలోని తొమ్మది డివిజన్లలో ఈ సర్వే చేసినట్లు వివరించారు. రాహుల్ యాత్ర ప్రభావం పైనా ఈ సర్వేలో ఆరా తీసారు. 39 శాతం మంది రాహుల్ యాత్ర మేలుచేస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేసారు.తాజాగా నితీశ్ ప్రభుత్వం ప్రకటించింది. రోజ్ గార్ యోజన పథకం ద్వారా ఇచ్చింది. ఆ తరువాత మహిళా ఓటర్ల ప్రభావం కీలకంగా మారుతోంది. మహిళా ఓటింగ్ లో మూడు శాతం మాత్రమే తేడా కనిపిస్తోంది. ప్రశాంత్ కిశోర్ ప్రభావం పైన ఆసక్తి నెలకొంది.ఇక నితీశ్ పని తీరు పైన 29 శాతం మంది సంతృప్తిగా ఉందని అభిప్రాయపడ్డారు. సీఎం గా మహాఘట్ బంధన్ నుంచి తేజస్వీ యాదవ్ కి 37 శాతం మంది మద్దతుగా ఉంటే నితీష్ కుమార్ కి 22 శాతం మద్దతు దక్కింది. ముస్లిం ఓటర్లు మహా ఘట్ బంధన్ కి 70 శాతం మంది ఎన్డీయేకు 21 శాతం మంది అనుకూలంగా ఉన్నట్లు సర్వే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఐతే,పొత్తుల లెక్కలు. అభ్యర్థులు ప్రచారం ప్రస్తుతం నెలకున్న హెూరా హెూరీ పోరులో కీలకంగా మారనున్నాయి. బీహార్ ఫలితం ఎన్డీఏ నాయకత్వం తరువాత ఎన్నికలు జరిగే రాష్ట్రాల పైన ప్రభావం చూపించటం ఖాయంగా కనిపిస్తోంది.

# తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్టీ నేత



-మొదటి పేజీ తరువాయి

పాటు ఆయా రంగాల ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు త్వరలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గం మూడో విడత ప్రకటన చేయనున్నట్లు తెలిపారు.

**నూతన కార్యవర్గ నియామాకాలు ప్రకటించిన అధ్యక్షురాలు**

అధ్యక్షులు కల్వకుంట్ల కవిత
కార్య నిర్వాహక అధ్యక్షుడు లకావత్ రూప్ సింగ్
ఉపాధ్యక్షులు రియాజుద్దీన్
మంచాల వరలక్ష్మి
పుస్కూరి శ్రీకాంత్ రావు
కొట్టాల యాదగిరి కోల శ్రీనివాస్
ప్రధానకార్యదర్శి రంగునవీన్ఆచారి
రాష్ట్ర కార్యదర్శులు జాడి శ్రీనివాస్,
గుంటి సుందర్, సేనాపతి అర్చన

**తెలంగాణ జాగృతి రాష్ట్రఅనుబంధ విభాగాలు**

జాగృతి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాస్
జాగృతి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ మూర్తి
బంజారా జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కేతావత్ రవీందర్ నాయక్
యువ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్
యువ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ గోగికార్
జాగృతి ఎంబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాకింకర్ సురేందర్
జాగృతి ఎంబీసీ రాష్ట్రఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి కోటేశ్వరచారి
జాగృతి బీసీ రాష్ట్రఉపాధ్యక్షుడు రుద్రారం శ్రీనివాస్ రజక లను నియామకం చేశారు.

**ఈ సందర్బంగా తెలంగాణ జాగృతి వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు,**

జాగృతి నియోజకవర్గ బాధ్యులు, మహిళా జాగృతి జిల్లా అధ్యక్షులు, ఆటో జాగృతి జిల్లాఅధ్యక్షుల కమిటీల సభ్యుల జాబితాను కవిత విడుదల చేశారు.

# దుర్గామాత నిమజ్జనోత్సవం.. ఘోర విషాదం

## 11 మంది భక్తుల మృతి

**పోలీసులు తెలిపిన సమాచారం.. అసలు ఘటన ఎలా జరిగింది?..జిల్లా కలక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో సహాయక చర్యలు**

**ప్రతినిధి నీలగిరివార్త):** దుర్గామాత నిమజ్జనోత్సవంలో ఆనందం బదులు విషాదం అలుము కుంది. ఖాండ్వా జిల్లాలోని పాంధాన పోలీస్ స్టేషన్ పరిధిలో జమాలి సమీపంలో శనివారం రాత్రి ఘోర అపశృతి చోటుచేసుకుంది. విగ్రహ నిమజ్జనానికి వెళ్తున్న ట్రాక్టర్%-%ట్రాలీ అదుపు తప్పి అబ్నా నదిలో పడిపోవడంతో 11 మంది భక్తులు మృతి చెందారు.

**పోలీసులు తెలిపిన సమాచారం అసలు ఘటన ఎలా జరిగింది?**

పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం, ట్రాక్టర్ వద్ద ఆడుకుంటున్న 12 ఏళ్ల బాలుడు అనుకోకుండా ఇగ్నిషన్ కీ తిప్పాడు. దీంతో ట్రాక్టర్ స్టార్ట్ అయి ముందుకు కదిలింది. విగ్రహాలతో నిండిన ట్రాలీ వంతెనపై నుంచి జారి నేరుగా నదిలో పడిపోయింది. ట్రాక్టర్‌లో ఉన్న 14 మంది భక్తులు నీట మునిగారు. ఇప్పటివరకు స్థానికుల సహకారంతో 11 మృతదేహాలను వెలికితీశారు. మిగిలిన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**జిల్లా కలక్టర్, ఎస్పీ పర్యవేక్షణలోసహాయక చర్యలు**

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని



శోధన ప్రారంభించాయి. జిల్లా కలక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో సహాయక చర్యలు జరుగుతున్నాయి. గ్రామస్తులు కూడా పెద్దఎత్తున సహకరిస్తున్నారు.

**ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ ఘటనపై తీవ్ర విచారం**

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ ఘటనతో ఖాండ్వా జిల్లాలో విషాదఛాయలు అలుముకున్నాయి. దుర్గామాత నిమజ్జనోత్సవం జరుపుకునే సమయంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రజలు తీవ్ర షాక్‌కు గురయ్యారు.



# సింగరేణితో జెన్ కో ఒప్పందం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:** హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా శుక్రవారం తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్‌లను కలిసి సుదీర్ఘ చర్చలు జరిపారు. తమిళనాడు రాష్ట్రంలోని తుత్తుకూడి జిల్లా ఊడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ కేంద్రం కోసం ప్రతి సంవత్సరం 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు వినియోగం ఉంటుందని జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. అందుకోసం సింగరేణి నుంచి బొగ్గు సరఫరా చేయాల్సిందిగా కోరారు. సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గాలలో బొగ్గు సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బొగ్గు సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులను ఆదేశించారు సి అండ్ ఎండీ బలరామ్. అదే సమయంలో తమిళనాడు జెన్ కోతో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఇరువురు అధినేతలు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ కేంద్రానికి ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదరటం నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమ్మెంట్) బి.వెంకన్న, జీఎం కో ఆర్డినేషన్, మార్కెటింగ్ టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక? హైకమాండ్ బిగ్ ట్విస్ట్ !!

- వేడెక్కుతున్న తెలంగాణలో ఎన్నికల ఫీవర్ మొదలు
- స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- దీంతో, ప్రధాన పార్టీలు ఎన్నికలకు సంసిద్ధం
- స్థానిక ఎన్నికల అంశంపై హైకోర్టు ఇవ్వనున్న తీర్పు కీలకం?
- జూబ్లీహిల్స్ బై పోల్‌కు వచ్చే వారం ప్రకటన వచ్చే అవకాశం?
- జూబ్లీహిల్స్‌లో గెలుపు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకం?

**చెన్నూరి అన్వేషి ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:**

తెలంగాణలో ఎన్నికల ఫీవర్ మొదలైంది. అటు స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. ఇటు జూబ్లీహిల్స్ బై పోల్ కు వచ్చే వారం ప్రకటన వచ్చే అవకాశం ఉంది. దీంతో, ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. స్థానిక ఎన్నికల పై హైకోర్టు ఇవ్వనున్న తీర్పు కీలకంగా మారనుంది. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ తమ అభ్యర్థిని ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జూబ్లీహిల్స్ లో గెలుపు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇక్కడ బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా




మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించారు. బీజేపీ తమ అభ్యర్థి విషయంలో ముగ్గురి పేర్లు పరిశీలిస్తోంది. ఇక కాంగ్రెస్ నుంచి ఈ సీటు కోసం పోటీ ఎక్కువగా ఉంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వరరావులకు ముఖ్యమంత్రి రేవంత్ బాధ్యతలు అప్పగించారు. అభ్యర్థి విషయంలో ఈ ముగ్గురి సూచనల మేరకు పార్టీ హైకమాండ్ కు నివేదిక ఇచ్చి అభ్యర్థిని ప్రకటించేలా రేవంత్ వ్యూహాలు సిద్ధం చేసారు. ఇదే సమయంలో పలువురు అభ్యర్థులు తమ పేరు ఖరారు కోసం ఢిల్లీలో లాబీయింగ్ ప్రారంభించారు. జూబ్లీహిల్స్ టికెట్ రేసులో ప్రధానంగా మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఉన్నారు. మాజీ మంత్రి కంజర్ల లక్ష్మీనారాయణ కోడలు అయిన కంజర్ల విజయలక్ష్మి కూడా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ మహిళా అభ్యర్థికి టికెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ కూడా మహిళా అభ్యర్థికే అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారు. మరో వైపు టికెట్ తనకు గ్యారెంటీ అని అంజన్ కుమార్ యాదవ్ ధీమాగా ఉన్నారు. మరో వైపు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఇప్పటికే ప్రచారం కూడా ప్రారంభించారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కాగా బీసీ అభ్యర్థిని బరిలోకి దించాలనే ఉద్దేశంతో ఈ సీటు ఆశించిన అజాహరుద్దీన్ కు ఎమ్మెల్సీ పదవి నుంచి రేసు నుంచి తప్పించారు.ఇప్పుడు ఢిల్లీ నుంచి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వైపు అభ్యర్థిగా ఖరారు చేసే అంశం పైన సానుకూలత కనిపిస్తున్నట్లుగా పార్టీ వర్గాల సమాచారం. ఈ సీటు కోసం నవీన్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ మధ్యనే పోటీ ప్రధానంగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.కాగా, అటు ఢిల్లీ నేతలు స్థానిక ఎన్నికలు జూబ్లీహిల్స్ బై పోల్ లో ఖచ్చితంగా సానుకూల ఫలితాలు వచ్చేలా పని చేయాలని నిర్దేశించారు. తాజాగా ఏఐసీసీ నేతల చర్చల వేళ ఆశావహుల జాబితా సిద్ధం చేయడంతో పాటు వారికి పార్టీతో ఉన్న అనుబంధం గురించి ఆరా తీసింది. మరో రెండు రోజుల్లో పార్టీ తమ అభ్యర్థిని అధికారికంగా ఖరారు చేసే అవకాశం ఉండటంతో చివరి ప్రయత్నాలను అభ్యర్థులు ముమ్మరం చేసారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
శనివారం
04.10.2025



# బండమీదిపల్లిలో ఘనంగా దసరా సంబరాలు

**అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పల్లకిసేవా రావాణ కాష్టంతో బాణాసంచ కాల్చి వేడుకలు అలైబలైతో ఐక్యమత్య చాటుకున్న గ్రామస్తులు**

నీలగిరి వార్త బషీరాబాద్

యాలాల:మండలంలోని బండమీదిపల్లి గ్రామంలో గురువారం దసరా పండుగా సంబురాలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని ఆడపడచులు, చిన్న, పెద్ద అందరు ఊరడమ్మ దగ్గర చేసుకొని సంబరాల్లో పాల్గొన్నారు. చిన్నారులు శ్రీరాములు, సీతామాత, లక్ష్మణుడు, ఆంజనేయుడి వేశాధారణలో గ్రామస్తులు భజనలు చేస్తూ ధుర్గామాత అమ్మవారికి పల్లకి సేవా చేశారు. అంతకు ముందు జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం రావణుడి సంహారం కోసం చిన్నారి రాములు భాణం ఎక్కుపెట్టి పదితలల రావణుడిని దహనం చేశారు. దీంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున భాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆటపాటలతో అలరించారు. అనంతరం అలయ్‌బలయ్ నిర్వహించి గ్రామస్తుల ఐక్యమత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గడ్డలి రాంచంద్రమ్మ, గడ్డలి లక్ష్మయ్య, గ్రామ పెద్దలు కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము చంద్రయ్య, కొమ్ము అనంతయ్య, చెట్టుకింది అంజయ్య, కొమ్ము కృష్ణ, గడ్డలి నర్సిములు, గడ్డలి పకీరప్ప, ఇందూరు విజయ్‌కుమార్, బలిజ బస్వరాజ్, వీరన్న, దత్తు నర్సిములు, దత్తు బాలప్ప, ఈడిగి ఆంజనేయులు, దౌల్తాబాద్ వెంకటేశ్, మంగలి లక్ష్మప్ప, బెస్త బసన్న, దత్తు లక్ష్మణ్, బొల్లె హన్మప్ప, పి. చంద్రప్ప, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మునగనూరు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దసరా వేడుకలు

**శ్రీశ్రీశ్రీ త్రిదండిశ్రీరామచంద్రరామానుజ జీయర్ పర్యవేక్షణలో నిర్వహణ**

నీలగిరివార్తప్రతినిధిహయత్ నగర్

విజయదశమి పర్వదిన సందర్బంగా మునగనూరు శ్రీ గోవింద క్షేత్రం లో శ్రీశ్రీశ్రీ త్రిదండిశ్రీరామచంద్రరామానుజజీయర్ స్వామి వారి పర్యవేక్షణలో దసరా పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయంఅష్టశతకలశాభిషేకారాధన తో ఆరంభమయిన ఉత్సవాలు స్వామివారికి అష్టోత్తరనామపూజల లో ఆనేకమంది భక్తులు పాల్గొని జీయర్ స్వామివారిచే తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రంగోవిందప్రియ మాసపత్రిక సంపాదకులు డాక్టరు వేంకటరాజు గోపాలాచార్యుల వారి శ్రీ వేంకటేశ్వర స్వామిదర్శనం ప్రవచన కార్యక్రమం తర్వాత కన్నులవిందుగా జీయర్ స్వామి వారిచే సహస్రనామార్చన శమీ వృక్షపూజ తీర్థ గోష్టి అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమాల్లో ఆశేష భక్తులు భక్తి శ్రద్దలతో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి తన్మయులైనారు.







# పుట్టిన మట్టిలో పండుగ పరవశం

**రుద్రంగి మండల కేంద్రంలో దసరా వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్**

**గ్రామస్థులతో కలిసి దసరా ఉత్సవాలను తిలకించిన విప్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గ్రామస్థులకు బంగారం(జమ్మి)ఇచ్చి ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్న విప్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణంలో షమి పూజలో పాల్గొని గ్రామస్థులతో కలిసి దసరా ఉత్సవాలను తిలకించారు గ్రామస్తులకు ప్రభుత్వ విప్ బంగారం (జమ్మి) అందజేసి ఆత్మీయ ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు ఇచ్చట ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది అన్ని పార్టీల కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకులు నాంపెల్లి (కమ్మరి)శ్రీనివాస్(50) గుండె పోటుతో మరణించగా, వారి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నీలం శేఖర్, బొజ్జ కనకయ్య, కూరగాయల శేఖర్ నాంపల్లి తదితరులు పాల్గొన్నారు





# దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ శిరిడి సాయిబాబా సేవా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో జమ్మి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని జమ్మి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వారాల దేవయ్య, ఉపాధ్యక్షులు కోనమ్మ నాగరాజు కార్యదర్శి గంప రాజేందర్, కోశాధికారి కూర రమేష్, ఎం. బేరి నర్సయ్య, పీ. చర్. రవీందర్‌రావు, తొగరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే సాయి సంస్థాన్ దాతలు, భక్తులు, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై సాయిబాబా దర్శనం పొందారు.

ఈ సందర్భంగా వారాల దేవయ్య మాట్లాడుతూ సాయిబాబా, అమ్మవారి కరుణతో అందరికీ శాంతి సమృద్ధి చేకూరాలని కోరుకుంటున్నానని తెలిపారు.



# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి**

**విజయదశమి శుభాకాంక్షలు**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు ఈసందర్భంగా జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ పూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లుమధుకర్, యాదగిరి, సి.ఐ లు కృష్ణ నాగేశ్వరావు మధుకర్ శ్రీనివాస్, ఆర్ఎస్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.





# 40వ డివిజన్ లో విజయదశమి సందర్భంగా శ్రీ బీరన్న దేవాలయంలో జమ్మి చెట్టుకు శమీ పూజలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విజయదశమి రోజున జమ్మి చెట్టుకు శమీ పూజ చేయడం వలన శత్రువులపై విజయం సాధించవచ్చని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు దసరా పండుగ రోజున ఉర్సు శ్రీ బీర న్న స్వామి దేవాలయంలో జమ్మి చెట్టుకు కార్పోరేటర్ మరుపల్ల రవి పూజలు నిర్వహించినారు జమ్మి చెట్టును తాక టం వలన పుణ్యప్రదమని పాపాలను నశింప చేస్తాయని భయంకరమైన రోగాలను నశింపచేస్తాయని పురాణాలు తెలియ జేస్తున్నాయన్నారు పాండవులు అజ్ఞాతం లోకి వెళ్లినప్పుడు జమ్మి చెట్టుపై ఆయుధాలు ఉంచి వారి ఆయుధాలకు పూజలు నిర్వహించి శత్రువులపై యుద్ధం చేసి విజయం సాధించినారు అన్నారు ఇట్టి శమీ పూజ కార్యక్రమంలో ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయ ధర్మకర్త మిర్యాల కుమారస్వామి ఉర్సు కురుమ కుల సంఘం కోశాధికారి మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్ సభ్యులు మరుపల్ల శివ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతం చీర రమేష్ చింతపట్ల ప్రశాంత్ మరుపల్ల భార్గవ్ సాయి వర్ధన్ సతీష్ కుమార్ గౌడ ప్రణవి చంద్ర దేవ్ అయ్యగారు బలబద్ర భాస్కర్ లు ఉన్నారు.



# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా వ్యవస్థ ప్రముక్ దావులూరి జీ మురళి జి**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్. ఎస్. ఎస్. టవర్ సర్కిల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాందేవ్ బాబా మందిర్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా.. జోహార్ మాల్ రాందేవ్ సేవా సమితి అధ్యక్షులు, పుర ప్రముఖులు కార్యకర్తలు , స్వయంసేవకులు పాల్గొన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు.

## వాలంటరీ రఫీ తల్లి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు నివాళులు సంతాపం తెలిపిన పలువురు నాయకులు

**మార్కాపురం, అక్టోబర్ 3 నీలగిరి వార్తా ప్రతినిధి :**

మార్కాపురం టౌన్ 13వ బ్లాక్ పూల సుబ్బయ్య కాలనీకి చెందిన వాలంటరీ రఫీ తల్లి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మరియు మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి అన్న రాంబాబు ఆమె కుటుంబానికి వ్యక్తిగతంగా వెళ్లి సంతాపం తెలిపారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మార్కాపురం టౌన్ ప్రెసిడెంట్ సలీం , 13వ బ్లాక్ కౌన్సిలర్ మరియు వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్ రావు , 12వ బ్లాక్ ఇన్చార్జి మహమ్మద్ ఉస్మాన్ , 9వ బ్లాక్ కౌన్సిలర్ సిరాజ్ , 18వ బ్లాక్ ఇన్చార్జి సయ్యద్ గఫూర్ , 11వ బ్లాక్ ఇన్చార్జి ఉత్తంకుమార్ , వార్డు అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ , కరిముల్లా (సిమెంట్ బ్రిక్స్), మాబు భాష , జాఫర్ , శీను , బిలాల్ , రామ్ రెడ్డి , రమణయ్య , ఇబ్రహీం, సీఎం ఖాసిం తదితరులు హాజరయ్యారు.వారు అందరూ వాలంటరీ రఫీ కి ధైర్యాన్ని ఇస్తూ, ఆయన తల్లి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



## మల్లిపెద్ది వెంకట సుబ్బయ్య గారికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా

**మార్కాపురం, అక్టోబరు 3, నీలగిరి వార్తా ప్రతినిధి:**

మార్కాపురం టౌన్ స్థానిక నెహ్రు బజార్ నందు తోలి మార్కెట్ యార్డ్ చైర్మన్,శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థాన మాజి చైర్మన్ పెద్దలు శ్రీ మల్లిపెద్ది వెంకట సుబ్బయ్య గారు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు వెంకట సుబ్బయ్య గారి పార్ధీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు...



## మద్యం విక్రయాలకు దసరా కిక్కు పండగతో భారీగా అమ్మకాలు

**హైదరాబాద్,అక్టోబర్ 3నీలగిరి వార్తా ప్రతినిధి:**

తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

## వాయుగండ ప్రభావంతో వంశధరాకు భారీగా వరద

### - మూడో ప్రమాద హెచ్చరిక జారీ-చేసినట్లు కలెక్టర్ వెల్లడి

**శ్రీకాకుళం,అక్టోబర్ 3నీలగిరి వార్తా ప్రతినిధి:**

తీవ్ర వాయుగుండం కారణంగా కురుస్తున్న వర్షాలతో వంశధార నదిలోకి వరదనీరు భారీగా చేరుతోంది. శ్రీకాకుళం జిల్లా హిరమండలంలోని గొట్టా బ్యారేజీ వద్ద వంశధార ఉధృతంగా ప్రవహిస్తోంది. ఒడిశాలోని అరబంగి, బడనాలా రిజర్వాయర్ల నుంచి నీరు విడుదల చేయడంతో నదిలోకి వరద భారీగా వస్తోంది. గొట్టా బ్యారేజీ నుంచి 1.04లక్షల క్యూసెక్కుల వరదనీరు దిగువకు ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులు తెలియజేయాలని ఆయన ఆదేశించారు. మరోవైపు జిల్లాలోని పాతపట్నం వద్ద మహేంద్రతనయ నదిలో నీటి ప్రవాహం పెరుగుతోంది. దీంతో పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ శివారు మహేంద్రనగర్ వీధిలోకి వరదనీరు చేరింది. పాతపట్నంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వంశధార నదిలో పెరిగిన వరద కారణంగా భామిని మండలం కీసరలో 300ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. బూర్జ మండలంలో నారాయణపురం, చిన్నలంకాం పరిధిలో చాలా చోట్ల పంటపొలాలు ముంపులో ఉన్నాయి.

## మార్కాపురం లో"సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం

### వ్యవసాయ, ఆక్వా రంగాల్లో భారీగా జీఎస్టీ తగ్గింపు

**మార్కాపురం అక్టోబర్ 3 నీలగిరివార్త: ప్రతినిధి**

మండల కేంద్రంలో అక్టోబర్ 3న "సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్ వారం (వీక్ 2)" కింద అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి, ఎంపీడీవో, ఉద్యాన శాఖ అధికారి, తహసిల్దార్ లు పాల్గొన్నారు. కార్యక్రమానికి స్థానిక రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ జీఎస్టీ తగ్గింపుల వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ, ఆహార, మత్స్యపార్వత రంగాలలో వచ్చే పరికరాలపై, ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు లక్షల్లో ఆదా జరుగుతుందని చెప్పారు. ప్రధానమైన జీఎస్టీ తగ్గింపులు %–% పొదుపులు ఇలా ఉన్నాయి. వ్యవసాయ పరికరాల లో ట్రాక్టర్లు (1800సి సి) %–% 12% నుంచి 5% కి: ?40,000 పొదుపు,ట్రాక్టర్ టైర్లు %ఒ% విడి భాగాలు %–% 18% నుంచి 5%: ?3,600,డ్రిప్ %ఒ% స్ప్రింక్లర్లు %– ?%24,000, వ్యవసాయ యంత్రాలు %– ?%42,000,సోలార్ పరికరాలు %– ?%10,500, అదేవిదంగా ఎరువులు %ఒ% రసాయనాల పై తగ్గింపు భారీ రసాయనాలు %– ?%2,218, బయోపెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియంట్స్ %– ?%140, అలాగే పాలు %ఒ% ఆహార పదార్థాలపై తగ్గింపు తేనే %– ?%65,పాలు %–% 5% నుంచి 0%,వెన్న, నెయ్యి %– ?%63-65,పాల కేన్లు %– ?%210, పండ్లు, కూరగాయలు %– ?%7,టెండ్లు ఆకులు %– ?%700, అదేవిదంగా ఫిషరీస్ %ఒ% ఆక్వా ఉత్పత్తులపై తగ్గింపునిల్వ చేపలు %– ?%35,చేపల వలలు %– ?%700, ఏరేటర్లు %– ?%3,500, ఎయిర్ పంపులు %– ?%1,768, ఈ విధంగా ఉన్నాయి.ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ వినియోగ ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపు వల్ల పొందగలిగే ఆదా స్పష్టంగా వివరించబడింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. పై గణాంకాలు సాధారణ మోడల్స్ పై ఆధారపడి ఉన్నవి. ధరలు సంస్థల ఆధారంగా మారవచ్చు గమనించగలరు.



## అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

### కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు

### ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు

### భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య

### దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

**హైదరాబాద్,అక్టోబర్ 3నీలగిరి వార్తా ప్రతినిధి:**

వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు.
ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

## అలయ్ బలయ్‌కు ప్రముఖుల రాక తెలంగాణ వంటకాలతో రుచి

**హైదరాబాద్,అక్టోబర్ 3నీలగిరి వార్తా ప్రతినిధి:**

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో 'అలయ్ బలయ్' ప్రారంభమైంది. ఏటా దసరా మర్నాడు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, భాజపా ఎంపీ లక్ష్మణ్, ప్రముఖ సినీనటులు నాగార్జున, బ్రహ్మానందం, ఎమ్మెల్యే సుజనాచౌదరి, సీపీఐ నేత నారాయణ, తెజస నేత ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, కల్వకుంట్ల కవిత తదితరులు హాజరయ్యారు. దత్తాత్రేయ వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ మొదలైంది. ఎంతో ఉత్సాహంగా సాగింది. తెలంగాణ వంటలను ఆహుతులకు రుచి చూపించారు.

# దాతలను సన్మానించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్

**తాండూరు, అక్టోబర్ 3 నీలగిరి వార్త :**



తాండూర్ ఈ రోజు తాండూర్ పట్టణం లోనీ శ్రీ మాత కట్టమైసమ్మ దేవాలయంలో గత 9- రోజులు నవరాత్రి వేడుకలు, బతుకమ్మ సంబరాలు విజయ వంతం చేసినందుకు కాలనీ వాసులను శ్రీ మాత కట్టమైసమ్మ ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆలయంలో ఇన్వేటర్ ఇప్పించిన దాతలైన హనుమంత్ రెడ్డి , ఉప్పు సిద్దన్న ను గౌరవ అధ్యక్షులు శ్రీ వర్య విఠల్ నాయక్ , అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో సన్మానిచడం జరిగింది.

అదే విధంగా నవరాత్రుల సమయంలో అన్నివిధాల సహకరించిన భాస్కర్ రెడ్డి , నవాజ్ రెడ్డి , మహేశ్ , అజిలయ్య లను ఘనంగా సన్మానిచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎస్ సుధాకర్ మెకానిక్ , నల్ల పాపయ్య, టి రాములు వెంకటయ్య, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం రేవంత్ రెడ్డిని కలిసిన నేతలు

**తాండూరు, అక్టోబర్ 3 నీలగిరి వార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు నేతలు కలిశారు. శుక్రవారం కొడంగల్ లోని నివాసంలో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ , బీరారం మైపాల్ రెడ్డి, కోర్వార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు స్వాగతం పలికిన కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ కు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు బిజెపి రాష్ట్ర నాయకులు,కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి శుక్రవారం హైద్రాబాద్ లోని బేగంపేట విమానాశ్రయం లో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారికి కండువా కప్పి స్వాగతం పలికారు.హైదరాబాద్లో హెచ్ఐసీసీలో జీటో కనెక్ట్ ఎగ్జిబిషన్ ను కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రారంభించానున్నారు.జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు ఎగ్జిబిషన్ జరగనుంది. ఎగ్జిబిషన్లో 600కు పైగా స్టాల్ను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. జీటో కనెక్టు 2 లక్షల మందికి పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉంది. వాణిజ్య నెట్వర్కింగ్, స్టార్టప్ ప్రోత్సాహం, సెషన్లు వర్క్ షాప్ లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు, బాబా రామేవ్ పాల్గొన్నారు.



# అక్రమ షెడ్లను, నిర్మాణాలను తొలగించాలి

## సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ షెడ్లను తొలిగించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ఎ. రమేష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు వేస్తున్నారు అని గుర్తు చేశారు. చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడ పడితే అక్కడ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అని అన్నారు. కావున అధికారులు వెంటనే అక్రమ నిర్మాణాలను తొలిగించాల్లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి. దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.






# సి ఎం ను కలిసిన ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు యం.అంకిత్

**తాండూరు, అక్టోబర్ 3 నీలగిరి వార్త :**

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు యం.అంకిత్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం కొడంగల్ లోని సి ఎం నివాసంలో కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# నవాబుపేట్ మండలంలో ఘనంగా దసరా ఉత్సవాలు

## తన స్నేహితులతో కలిసి జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

గత తొమ్మిది రోజులుగా నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారి ఆశీస్సులతో నవపేట్ మండల పలు గ్రామాలలో ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ దసరా ఉత్సవాలను భాగంగా నవపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నవపేట్ మండల్ జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి తన మిత్రులతో కలిసి జంబి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా విజయదశమి పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగిందని ఈ పండుగను తన స్నేహితులతో జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి పేర్కొన్నారు.



# హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి దసరా పండుగ శుభాకాంక్షల వెల్లువ

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చెడుపై విజయానికి గెలుపుగా తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే పండుగ దసరా పండుగ అని అన్నారు. దుర్గాదేవి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలన్నారు.



# స్నేహితుడి మరణం.. కదిలొచ్చిన స్నేహాబంధం

## స్నేహితుడు కుటుంబానికి ఒక లక్ష యాభై వేలరూపాయలు అందజేసిన టెన్త్ క్లాస్ బ్యాచ్ 1996,2007

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 3**

మునగాల మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఇటీవల మరణించిన కొమర్రాజు నాగ సైదులు అకాల మరణానికి చింతిస్తూకొమర్రాజు నాగ సైదులు కుటుంబానికి అండగా నిలవడానికి ఆయన పాత స్నేహితులు తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది.వివరాలు:స్వల్ప కాలంలోనే వారి టెన్త్ క్లాస్ బ్యాచ్ సభ్యులంతా కలిసి లక్షల్లో విరాళాలు సేకరించారు.1996 నుంచి 2007 మధ్య కాలానికి చెందిన పూర్వ విద్యార్థులంతా ఒక్కటై, మరణించిన తమ మిత్రుడు కొమర్రాజు నాగ సైదులు భార్య గంగాభవానికి, ఆయన కుటుంబ సభ్యులకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించారు.ఒక్కటైన స్నేహబంధం! ?1,50,000 అందజేత!స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనంగా... ఈ టెన్త్ క్లాస్ బ్యాచ్ సభ్యులు మొత్తం ?1,50,000 (లక్షా యాభై వేల రూపాయలు) సేకరించారు.ఈమొత్తాన్ని శుక్రవారం నాగసైదులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి పనస విజయలక్ష్మి,పనసరమేష్ అధ్యక్షత వహించారు. తమ సహోదరుడి కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి విద్యార్థికి వారు ధన్య వాదాలుతెలిపారు.



# శ్రీమాన్ పండరీనాథ్ సార్ కు ఘన సన్మానం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబ్ పేట్ మండలం అక్నాపూర్ గ్రామంలో పాఠశాలలో 1972-1984 మధ్యకాలంలో విద్యాబోధన చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు యం. పండరినాథ్ కు పూర్వ విద్యార్థులు వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. పుష్కర కాలం పాటు గ్రామానికి సేవలందించి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి జీవితాలలో వెలుగులను నింపిన మహానుభావుడని ప్రశంసించారు. మీరు పెట్టిన అక్షర భిక్షతోనే ఈరోజు మా ఊరిలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగులుగా వ్యాపారవేత్తలుగా సంఘ సేవలో సమాజ సేవలో గుర్తింపు పొంది వివిధ రంగాలలో ఎదిగేటందుకు బాటలు వేశారని పొగిడినారు.అభిమానంతో కొందరు శిష్యులు గజమాల వేయగా మిగిలిన శిష్యులు నూతన వస్త్రములతో బంగారు ఉంగరంతో శాలువా పూలదండలతో సన్మానించి గురువు పాదాలకు ప్రణమిల్లి వారి ఆశీస్సులు తీసుకొని తమ అనుభవాలను పంచుకున్నారు.

శ్రీ పండరీ నాథ్ పూర్వ విద్యార్థులు గోవిందోళ్ల నర్సింలు గౌడ్, బేగరి దేవదాస్, భానూరి నర్సిములు, గోవిందోళ్ల రమేశ్, జంగం పరమేశ, తలారి ఆశీర్వాదం, బేగరి బుచ్చయ్య ఈదులపల్లి శ్రీనివాస్ గౌడ్ , కౌకుంట్ల బందయ్యగౌడ్ పసుల లక్ష్మణ్ తలారి శివరాం బేగరి బందయ్య లతో పాటు గ్రామ పెద్దలు యువజన సంఘాలనాయకులు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అంబేద్కర్ యువజన సంఘం, ఛత్రపతి శివాజీ యువజన సంఘం, కొమురం భీమ్ యువజనసంఘం, శివ సేన యువజన సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




# ఘనంగా శ్రీ వరుణ్ హోటల్స్ ప్రారంభోత్సవం ...!

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్ డివిజన్ లోని మునుగనూర్ ప్రధాన రోడ్ మార్గం లో షిరిడి కాలనీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరుణ్ హోటల్స్ ప్రారంభోత్సవానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఘనంగా ప్రారంబించారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముందుగా హోటల్ యాజమాన్యానికి నరసింహ కి శుభాకాంక్షలు తెలుపుతూ, హోటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, కస్టమర్లకు శుభ్రతతో కూడిన మంచి రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి,బీజేపీ డివిజన్ కార్యవర్గ సభ్యులు వస్పరి వెంకటేష్, జనార్దన్, ఈటబోయిన నర్సింహ,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు అఖిల్ మరియు షిరిడి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



# మార్కండేయ నగర్లో దేవీ నవరాత్రుల వేడుకలలో పాల్గొన్న పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి**

మార్కండేయ నగర్లో ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలవకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్లో వెల్ఫేర్ అధ్యక్షులు నవీన్ భవాని స్వామి ఆధ్వర్యంలో ప్రతి ఏటా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవీ నవరాత్రుల ఉత్సవాలకు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, "గత 22 ఏళ్లుగా మార్కండేయ నగర్లో ప్రజల భాగస్వామ్యంతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాలను నిర్వహించడం నిజంగా అభినందనీయమైన విషయం అని అన్నారు. ఈ ఉత్సవాలు మన సాంప్రదాయాలను కాపాడే దిశగా, సమాజంలో ఐక్యతను పెంపొందించే దిశగా పెద్ద పునాది వేస్తున్నాయి అని అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలోఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు నిండాలని మనసారా కోరుకుంటున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ నాయకులు కృష్ణ , దళిత సంఘాల నాయకులు ప్రశాంత్ , సీనియర్ నాయకులు తాటి రవికుమార్ , డేవిడ్ గారు తదితరులు పాల్గొన్నారు. స్థానిక బస్తీవాసులు కూడా అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. భక్తజన సమూహంతో నిండిన ఈ ఉత్సవ మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించి ప్రాంతమంతా ఉత్సాహభరితంగా మారింది. స్థానికుల సహకారంతో ప్రతి ఏడాది జరిగే ఈ దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఇప్పుడు మార్కండేయ నగర్కు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయి.



# దేవరకొండ పురపాలకలో గాంధీ జయంతి

దేవరకొండ నీలగిరి వార్త

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పురపాలక సంఘం నందు మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సక్రనాయక్, మునిసిపల్ కంప్యూటర్ ఆపరేటర్ రవికుమార్, సిబ్బంది చంద్రమౌళి, రవి పాల్గొన్నారు.




# గ్రీన్ గార్డెన్ హెూటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

వ్యాపారంతో పాటు ఉపాధి కల్పన అందిస్తున్న శ్రీనివాస్ గౌడ్ అభినందనీయుడు

హెూటల్ యజమానిని అభినందించి శాలువతో సన్మానించిన ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు రుచి సుచి తో కూడిన రెస్టారెంట్ అండ్ హెూటల్స్ మరిన్ని ఏర్పాటు చేసి భోజనం ప్రియులకు చేరువ కావాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.

దేవరకొండ పట్టణంలోని ముదిగొండ %శ% రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ గార్డెన్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, గ్రీన్ గార్డెన్ హెూటల్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెదిరె మేఘా రెడ్డి తో కలిసి ప్రారంభించి, హెూటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసి లాడ్జింగ్ లను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా హెూటల్ యజమాని కుంభం శ్రీనివాస్ గౌడ్ ను అభినందిస్తున్నానని తెలిపారు. వ్యాపారంతో పాటు ఉపాధి కల్పన కల్పించడం ద్వారా ఆయన కొంతమేర నిరుద్యోగాన్ని నిర్మూలించారని తెలిపారు. చిన్న వయసులోనే ఇలాంటి వ్యాపారాలు నిర్వహిస్తూ ముందుకు వెళుతున్న శ్రీనివాస్ గౌడ్ అభినందనీయుడని తెలిపారు. తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెదిరె మేఘా రెడ్డి, చెన్నకేశవులు గౌడ్,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, కాంగ్రెస్ నాయకులు వైయస్ కరుణాకర్, జాన్, జైరామ్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పల్లా వెంకట్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

సిపిఐ జాతీయ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి ని శుక్రవారం దేవరకొండ మండలంలోని పడమటి పల్లి గ్రామంలో వారి నివాసంలో ప్రజా ప్రతినిధులు, సిపిఐ రాష్ట్ర నాయకులతో కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,నాయకులు గోపాల్ రావు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మునగాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 3

మునగాల:మండలకేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతివేడుకలు నిర్వహించారు,వాసవి క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి ప్రవీణ్, అధ్యక్షతన నిర్వహించారు, ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, వంగవీటి గురుమూర్తి, చీల్లంచర్ల ప్రభాకర్, చెక్క కిషోర్, కందిబండ మంగేష్, కందిబండ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.




# 5న జల్సా ఏ సిరతున్ నబి సామూహిక వివాహాల కోసం ఏర్పాట్లు పూర్తి

దేవరకొండ నీలగిరి వార్త

ఈద్గా కమిటీ మరియు మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్, ఇస్లాహే ముఆష్ రా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న ఆదివారం దేవరకొండ పట్టణంలోని స్థానిక అఖ్సా మస్జిద్ లో జరిగే 35వ జల్సా ఏ సీరతున్ నబీ సభ కు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈద్గా కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే ఈ యొక్క జల్సా లో సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు. దాదాపు నగరం నుండి మూడు వేల మంది హాజరయ్యే ఈ జల్సాకు స్థానిక అఖ్సా మస్జిద్ (చిన్న దర్గా ) లో ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్, నల్గొండ, వరంగల్ తదితర ప్రాంతాల నుండి ముఖ్య అతిథులుగా... హజ్రత్ మౌలానా మహ్మద్ అబ్దుల్ రహీం బ నయీమ్ సాబ్, హజ్రత్ మౌలానా ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సాబ్, హాఫిజ్ అబ్దుల్ అజీజ్ సాబ్, హజ్రత్ మౌలానా మహ్మద్ ఉమర్ అభిదీన్ ఖాస్మి సాబ్, హజ్రత్ మౌలానా ఎహ్సానోద్దీన్ సాబ్, హజ్రత్ మౌలానా నిజామోద్దీన్ సాబ్, నాజిమ్ జల్సా హజ్రత్ మౌలానా ఖవి సాబ్. ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి సాబ్... ప్రత్యేక ఆహ్వానితులుగా శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర ఆయనపై విశ్వసనీయత అదేవిధంగా ప్రపంచశాంతి తదితర అంశాలపై ప్రముఖులు ప్రసంగిస్తారని తెలిపారు. జల్సాలో పాల్గొంటున్న మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి భోజన ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలు జంటలకు సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు, ఈ యొక్క జల్సా కు సహకరిస్తూ చేయూతనందిస్తున్న ప్రతి ఒక్కరికి కమిటీ





తరపున ధన్యవాదాలు తెలిపారు.... ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ సాలర్ ఖదీర్, మహ్మద్ షబ్బీర్, ఖాజా మైనొద్దీన్, సభ్యులు మహ్మద్ సలీం, సయ్యద్ దస్తగిర్, జామిన్ అలీ, ఎస్ కె బురాన్, మహ్మద్ షకీల్, యండి ముజీబ్, జాఫర్ ఖాన్, యండి అఫ్రోజ్, సయ్యద్ అజీజ్, ఎస్ కె ఇల్యాస్ బాబా, ఎస్ కె అజ్మత్, హమీద్, యండి నజీర్, ఖైసర్, ఇస్మాయిల్, షఫీఉల్లా, మంజూర్, ఖాలేఖ్, జాకీర్, ఖాజా, బారి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద వృద్ధాశ్రమం లో బియ్యం, పండ్లు అందజేత

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సంతోషి కరుణామయి అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద వృద్ధాశ్రమం, దురాజ్ పల్లిలో బియ్యం, పండ్లు అందించినట్లు సంతోషి కరుణామయి అమ్మ సేవా సమితి కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ కరుణామయి శ్రీ విజయేశ్వరీ మాత జన్మదినం సందర్భంగా విజయదశమి రోజు అమ్మ సేవా సమితి, సూర్యాపేట సభ్యుల సహకారం తో 10 వేల రూపాయలు విలువ గల బియ్యం, ఇడ్లీ రవ్వను వివేకానంద వృద్ధుల ఆశ్రమం యాజమాన్యం కు అందించి, వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసినట్లు తెలిపారు, అమ్మ విజయేశ్వరీ మాత ఆశ్రమం పి యస్ ఆర్ నెల్లూరు జిల్లా పెంచలకోనలో ఉందని, అక్కడ విద్య, వైద్యం అమ్మ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన స్కూల్ లో కాలేజీలో హాస్పిటల్ లో గిరిజనులకు,ఆర్థికంగా వెనుక బడిన వారికీ ఉచితంగా విద్య, వైద్యం అందిస్తారని తెలిపారు. పెంచలకోన అమ్మ ఆశ్రమం లో త్రిశక్తి మాత, గాయత్రి మాత, భారత మాత మందిరాలలో నిరంతరం ఆధ్యాత్మిక, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని, దర్శనం కు వచ్చిన భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ చేస్తారని తెలిపారు, ఈకార్యక్రమం లో వివేకానంద వృద్ధుల ఆశ్రమం చైర్మన్ సవరాల సత్యనారాయణ, అమ్మ సేవా సమితి సభ్యులు మిర్యాల శివ కుమార్, గోపగాని గిరిధర్, గుడిపాటి అంజయ్య మిర్యాలగూడ, మిర్యాల లలిత్ కుమార్, ఈగా విజయలక్ష్మి, మిర్యాల కవిత, కల్పన టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన సూర్యాపేట ప్రజలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-



అక్టోబర్ నెల ఒకటో తారీఖున రాత్రి హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కన్నుమూసిన మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివదేహానికి సూర్యాపేట పట్టణంలో ఎస్వీ కాలేజీ వద్ద ప్రజలు వేలాదిగా హాజరై ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి నుంచి దామోదర్ రెడ్డి భౌతికకాయాన్ని పట్టణంలో పాత బస్టాండ్, పూల సెంటర్, పి ఎస్ ఆర్ సెంటర్ మీదుగా వాణిజ్య భవన్, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పట్టణ ప్రజలు వేలాధిగా హాజరై జననాయకునికి చివరిసారి వీడ్కోలు పలికారు. దారిపొడుగున బాణాసంచా కాల్చి తూ, పూలు జల్లుతూ ప్రజలు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కార్యకర్తలు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ దామోదర్ రెడ్డి భౌతిక కాయం వుంచిన వాహనం వెంట నడుస్తూ కనిపించారు. పట్టణంలో పలుచోట్ల ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి 1985లో తుంగతుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత 1989,1994,2004 లో తుంగతుర్తి నుండి 2009లో ఆయన సూర్యాపేటలో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ఆయన రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. అనేకమంది నాయకులను తయారుచేసిన చరిత్ర దామోదర్ రెడ్డిది. కార్యకర్తలకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్న ఆయన అండగా ఉండే వారిని పార్టీ కోసం ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని ఈ సందర్భంగా పలువురు నాయకులు తెలిపారు. దామోదర్ రెడ్డి భౌతికాయాన్ని ప్రజల సందర్శనార్థం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉంచారు. శనివారం ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి లో జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమాన నాయకునికి చివరిసారి కన్నీటి వీడ్కోలు పలికారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతి వాడవాడల నిర్వహిస్తారని అన్నారు. జాతిపిత అయిన మహాత్మా గాంధీని ఈ సమాజం ఎప్పుడూ మరిచిపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి జెడ్ సివనం శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కిరాణా మర్చంట్ జనరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

గాంధీ జయంతిని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని కిరాణా మర్చంట్ జనరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని గాంధీ బజార్లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య మాట్లాడుతూ సత్యం అహింస గాంధీ చూపిన మార్గం స్వాతంత్ర సంగ్రామానికి మార్గం ఏర్పడి అహింస ద్వారా స్వాతంత్రాన్ని సిద్ధించిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుంచకూరి లక్ష్మణ్, కర్నాటి గోవర్ధన్, నేలాంటి కిరణ్, నీల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రావణ సంహార దహనం 5,10, 116 దక్కించుకున్న కొండ శ్రీశైలం మల్లేశ్వరి

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలో విజయదశమి పురస్కరించుకొని దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే రావణ సంహార దహన కి వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పట్టణానికి చెందిన తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్ ఆయన సతీమణి మాజీ వార్డ్ కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి యాదవులు 5,10,116 రూపాయలకు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు .గత సంవత్సరం సైతం 4,20,116 రూపాయలకు దక్కించుకున్నారు . ఈ సంవత్సరం కూడా వేలంపాట ద్వారా రావణ సంహార దహన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్ యాదవ్, కోశాధికారి శిరం దాసు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఒక పెద్ద కుటుంబం రాజకీయ హవా ముగిసినట్టే!

నల్లగొండ జిల్లాలో టైగర్ దామన్నగా పిలిచే ఎమ్మెల్యేదామోదర్‌రెడ్డి మృతి

రాంరెడ్డి వెంకటరెడ్డి,దామోదర్ రెడ్డి ఇద్దరు అన్నదమ్ములు

ఇద్దరి జీవితం కాంగ్రెస్ పార్టీలోనే మొదలై అదే పార్టీలో ముగిసింది

వీరిద్దరిలో ఉన్న కామన్ పాయింట్ ఇద్దరూ ఐదు సార్లు ఎమ్మెల్యేలు

**చెన్నూరి అన్వేషి ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త**



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టైగర్ దామన్న గా సుపరిచితులైన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూసిన విషయం తెలిసిందే!గత కొన్నాళ్ళుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనహైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రి లో చికిత్సపొందుతూ బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఖమ్మం జిల్లాలో జన్మించినా తుంగతుర్తిలోనే ఆయన రాజకీయంగా ఎదిగారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణంతో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ నేపథ్యం ఉన్న ఒక పెద్ద కుటుంబం రాజకీయ హవా ముగిసినట్టే అని చర్చ జరుగుతోంది.రాంరెడ్డి వెంకటరెడ్డి,దామోదర్ రెడ్డి ఇద్దరు అన్నదమ్ములు వీరిద్దరి స్వస్థలం ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం. ఇద్దరిలో రాంరెడ్డి వెంకటరెడ్డి పెద్ద ఆయన తమ్ముడే నిన్న మరణించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి. ఇద్దరి జీవితం కాంగ్రెస్ పార్టీలోనే మొదలై అదే పార్టీలో ముగిసింది వీరిద్దరిలో ఉన్న కామన్ పాయింట్ ఏంటంటే ఇద్దరు ఐదు సార్లు ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. రాంరెడ్డి వెంకటరెడ్డి సుజాతనగర్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా, పాలేరు నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన అభిమానులు ముద్దుగా రాంరెడ్డి వెంకటరెడ్డిని టైగర్ వెంకట్‌రెడ్డి అని పిలుచుకుంటారు.తమ్ముడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, సూర్యాపేట నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన అభిమానులు ముద్దుగా రాంరెడ్డి దామోదర్ రెడ్డినీ టైగర్ దామన్నఅని పిలుచుకుంటారు. వీరిద్దరి మరణంతో కాంగ్రెస్ పార్టీలో బలమైన రాజకీయ కుటుంబం హవా ముగిసిందని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఆర్యవైశ్యులందరికీ అందుబాటులో ఉండేలా వాసవి భవన్ నిర్మాణం

- సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ చైర్మన్ మీలా మహదేవ్

సేవా కార్యక్రమాలకు నిలయంగా వాసవి భవన్

- వాసవి భవన్ ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యాంప్రసాద్

సూర్యాపేటలో ఘనంగా వాసవి భవన్ ట్రస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఆర్యవైశ్యులందరికీ అందుబాటులో ఉండేలా వాసవి భవన్ నిర్మాణం చేపట్టాలని సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీ చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో వాసవి భవన్ ట్రస్ట్ చైర్మన్ తోట శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వాసవి భవన్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి భవన్ సూర్యాపేట పట్టణంలో సేవా కార్యక్రమాలకు ఒక వేదిక కానుందని అన్నారు. వ్యాపారులకు కావాల్సిన సమాచారం, శిక్షణ ఇవ్వడానికి, సెమినార్ నిర్వహించడానికి, జీఎస్టీ వంటి వాటి మీద అవగాహన సదస్సులు నిర్వహించడానికి వాసవి భవన్ కేంద్రంగా ఉంటుందని వారు తెలిపారు. కరోనా సమయంలో వాసవిభవన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా మాస్కులు తయారుచేసి కరోనా సమయంలో ప్రజలకు అందజేశారని అన్నారు. ఈ భవన నిర్మాణానికి సహకరిస్తున్న మీలా మహదేవ్ కు మరియు దాతలందరికీ తోట శ్యామ్ ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,వాసవి భవన్ సెక్రటరి బిక్కుమల్ల కృష్ణ,ట్రెజరర్ మిర్యాల సుధాకర్,కోటగిరి రాధాకృష్ణ, ఇమ్మడి సోమనర్సయ్య, కక్కిరేణి చంద్రశేఖర్, సింగిరికొండ రవీందర్,రాచర్ల కమలాకర్, రాచర్ల వెంకటేశ్వరరావు, కలకోట లక్ష్మయ్య,రాచకొండ శ్రీనివాస్,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.









# సోమపంగు సృజన కుమార్ మృతి బాధాకరం

సోమపంగు సుజనకుమార్ దశదిన కార్యక్రమానికి 50 కేజీల రైస్ అందజేసిన అంబేద్కర్ యువజన సంఘంసభ్యులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 3**

మునగాల:మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో మూడు దశాబ్దాల క్రితంస్థాపించబడిన అంబేద్కర్ యువజనసంఘం గ్రామ అభివృద్ధికి,సామాజిక సేవా కార్యక్రమాలకు అగ్రగామిగా నిలుస్తోంది,అంబేద్కర్ యువజన సంఘంపెద్దలసహకారంతో, యువతలో సామాజిక స్పృహ పెంచే విధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూప్రతికుటుంబానికి తోడ్పాటుగా నిలుస్తోంది.ఈక్రమంలో గ్రామానికి ఎంతో సేవ చేసిన మాజీ సర్పంచ్ సోమపంగు సైదులు పెద్ద కుమారుడు సోమపంగు సుజన కుమార్, దురదృష్టవశాత్తు రోడ్డుప్రమాదంలో మరణించడంజరిగింది. వారి కుటుంబానికి దశదినకర్మకు శుక్రవారం అంబేద్కర్ యువజనసంఘంవారు పెద్దలసహకారంతో 50 కిలోల బియ్యంఅందజేశారు,ఇలాంటి సందర్భాల్లో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు చేయూతనిస్తూ అంబేద్కర్ యువజనసంఘం ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందించాలని, గ్రామంలో ఏ విధమైన సేవాకార్యక్రమంజరిగినా ఈఅంబేద్కర్ యువజన సంఘం ముందుండి స్ఫూర్తిదాయకంగా వ్యవహరించడం ఒకగొప్ప విషయం. నిజంగాఈసంఘం కార్యకలాపాలు అంబేద్కర్ ఆలోచనలతో,సామాజికన్యాయం భావజాలంతో ముందుకు సాగుతున్నాయి.ఈకార్యక్రమంలోఅంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షుడు కత్తి శ్రీను, గౌరవాధ్యక్షుడు రేమిడాల లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కత్తి కోటయ్య, ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,సోమపంగురమణయ్య, కత్తిరాజు,సోమపంగు బుచ్చిరాములు, డాక్టర్ వెంకటేశ్వర్లు,కత్తి గోపి,కత్తి సాయి,కొత్తపల్లి సాయిరాం,కొత్తపల్లి నరసయ్య,సోమపంగు హరికృష్ణ, శివకృష్ణ, కత్తి నాగబాబు, కత్తి నాగయ్య,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి( దామన్న ) మృతి బాధాకరం

- మునగాల మండలపార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 03**

మునగాల: మండలకేంద్రంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటోకి నివాళు లర్పించిన మండలశాఖ ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, మాట్లాడుతూ,వైయస్ హయాంలో ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన దామన్న తుంగతుర్తించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సూర్యాపేట ఎమ్మెల్యేగా పనిచేశారు,కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుని కోల్పోయిందనిఅన్నారు.

ఈకార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు జానకిరెడ్డి, కాంగ్రెస్ పార్టీగ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్,మండల సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు,కుక్కడపు లక్ష్మయ్య, కొండ రామాంజిగౌడ్, తదితరులు పాల్గొనికాంగ్రెస్ పార్టీతరపున సంతాపం ప్రకటించారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ నల్ల మాద నారాయణరెడ్డి మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో పయనించాలని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ పాత్ర గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి,సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు , జెడ్ సి వనం శ్రీనివాసులు, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, గోవిందు కొండయ్య, గుద్దేటి జంగయ్య, బొడ్డుపల్లి భీష్మాచారి , నీల బుచ్చయ్య, కర్నాటి గోవర్ధన్, కుంచకూరి లక్ష్మణ్, నీల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.




# గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మహాత్మా గాంధీ చూపిన అహింసా, శాంతి మార్గం ద్వారానే సమాజంలో ఉన్న సమస్యలు, విభేదాలు, వత్తిడులను అధిగమించొచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. గురువారం మార్కెట్ యార్డ్ గంజిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాక, అహింసా సిద్ధాంత పితామహుడని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ తహసిల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపార రంగాలలో రాణించాలి: లక్ష్మీనారాయణ రెడ్డి

**హుజూర్ నగర్, అక్టోబర్ 03:**

యువతి యువకులు స్వయం ఉపాధి కల్పించుకొని వ్యాపార రంగాలలో రాణించి పది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని టీపీసీసీ డివిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపల సింగారం లో నూతనంగా ఏర్పాటుచేసిన బుజ్జమ్మ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని స్థానిక నాయకులతో, డీలర్ చెడపంగు జయరాజుతో కలిసి పెట్రోల్ బంకును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతి యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కల్పించుకొని వారి కాళ్లపై వారు నిలబడి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు పిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం నమ్మకంతో వాహనదారులకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ సేల్స్ ఆఫీసర్ ఎం సురేష్ కుమార్, సూర్యాపేట జిల్లా ఫిల్లింగ్ స్టేషన్ల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, మాజీ ఎంపీటీసీ ఆదిరెడ్డి ,ఎం గోపిరెడ్డి ,వి శేఖర్ రెడ్డి ,సింగారం మాజీ సర్పంచ్ కే జయరాజు, మౌలాలి, కే చిన్నప్ప ,ఇండియన్ ఆయిల్ సేల్స్ మేనేజర్ ఎం సురేష్ కుమార్ ,బుజ్జమ్మ ఫీలింగ్ సెంటర్ డీలర్ జయరాజు ,గుండెపంగు రమేష్ ,గంధం పాండు, కుటుంబ సభ్యులు చెడపంగు శంబయ్య ,,మాతంగి గాంధీ, ప్రసాద్, ప్రభాకర్ రావు రత్నకుమారి , వ్యాయామ ఉపాధ్యాయులు కే ప్రదీప్, బంకా వెంకటరత్నం, మాతంగి రమేష్ సురేష్, అఖిల్, భాను ప్రసాద్, పండు, భవ్య శ్రీ, సోనీ, గగన్ తేజ్, నరసింహారావు, స్వర్ణలత, రాణిమ్మ, పాస్టర్ ఆనందరావు పాల్గొన్నారు.



# దేవరకొండలో రావణ దహనం

5 లక్షల పదివేల 116 రూపాయలు కు వేలం పాట ద్వారా రావణ దహనం దక్కించుకున్న కొండ్ర శ్రీశైలం మల్లేశ్వరి యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శమీ పూజ తో పాటు రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలిరాగా కన్నుల పండుగగా బాణాసంచా కాల్చుతూ చిన్నారుల నృత్యాలు డీజే పాటలతో ఆధ్యాంతం రావణ దహన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ ఏర్పాటుచేసిన విద్యుత్తు లైట్లు వెలుగులు డిజె సౌండ్లతో కన్నుల పండుగగా కళాశాల ఆవరణం ప్రజలతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరైనారు . దసరా ఉత్సవ కమిటీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండగలు ఆనందాల మధ్యన జరుపుకోవాలని ప్రతి ఒక్కరి ఇంటిలో ఆనందం ఐశ్వర్యం వెల్లి విరియాలని దసరా కొత్త ఆశయాలతో అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం రావణ దహన వేలంపాట ద్వారా గెలుచుకున్న దంపతులు కొండ్ర శ్రీశైలం మల్లేశ్వరి యాదవులను దసరా ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే బాలు నాయక్ ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ అధ్యక్షులు పగిడిమర్రి రఘురాములు, ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్ ,కోశాధికారి శిరందాసు కృష్ణయ్య, పగిడిమర్రి రాధా రాణి, కార్యక్రమంలో ఎంఏ సిరాజ్ ఖాన్, కొండ్ర శ్రీశైలం మల్లేశ్వరి యాదవ్, అఖిల,కొండ్ర సుర్జిత్ యాదవ్ ,కొండ్ర మహేష్ యాదవ్, ఆలంపల్లి నరసింహ, ముత్యాల సర్వయ్య, పున్న వెంకటేశ్వర్లు, పొన్నెబోయిన సైదులు, గాజుల మురళి, తాడిశెట్టి సుదర్శన్ , పంగునూరి లింగయ్య, అమర్, యూనుస్, తదితరులు పాల్గొన్నారు

# న్యూ లైఫ్ హాస్పటల్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

పేదలకు హైదరాబాద్ కార్పొరేట్ స్థాయి దేవరకొండలో వైద్యం అందించేందుకు ముందుకు వస్తున్న వైద్యులను అభినందిస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని సబ్ జైల్ ఎదురుగా ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ మదర్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, న్యూ లైఫ్ హాస్పిటల్ ను ప్రారంభించి,హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ ధనంజయ నాయక్ కోర్ర డాక్టర్ నవ్య చింత లను అభినందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, కండీయా నాయక్, బొజ్జ నాయక్,హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ కేంద్ర కార్గారంలో గాంధీ జయంతి వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం కేంద్రకారాగరం వరంగల్ లో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం జరుపబడింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ తరపున కుమారి చంద్ర ప్రసన్న జూనియర్ సివిల్ జడ్జి హనుమకొండ వీరన్న అసిస్టెంట్ కమాండెంట్ ఫోర్త్ బెటాలియన్ హాజరైనారు జడ్జి మాట్లాడుతూ జైల్లో ఖైదీలకు ఇచ్చే శిక్షణ ద్వారా నేర్చుకొని వాటిని ఉపయోగించుకొని బయటికి సమాజంలో వెల్లిన తర్వాత బ్రతుకుతెరువు ఏర్పరచుకొని మంచి ప్రవర్తనతో కుటుంబాన్ని పిల్లలను పోషించుకుంటూ జాగ్రత్తగా చూసుకొని వృధి లోకి తేవాలని కోరినారు వీరన్న మాట్లాడుతూ సత్రప్రవర్ధన కలిగి ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు . ఆటల పోటీల్లో గెలుపొందిన ఖైదీలకు జడ్జి బహుమతులు ప్రదానం చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి పర్యవేక్షణ అధికారి పరవస్తు వెంకటేశ్వర స్వామి, కె పూర్ణ చందర్, జైలర్ శ్రీ ఎం సుధాకర్ రెడ్డి, డిప్యూటీ జైలర్ మోహన్, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ పాల్గొన్నారు




# శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలు పరిసమాప్తం

## అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం, చక్ర తీర్థోత్సవం,ద్వజావరోహణం శమీ పూజ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు విజయ దశమితో ముగిశాయి. ఉదయం నిత్యాహ్నికం నిర్వర్తించి కలశోద్వాసన జరిపి అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం జరిపిన పిమ్మట చక్ర తీర్థోత్సవం (చక్ర స్నానం), ద్వజావరోహణం జరిపారు. దాదాపు ఎనభై వేల మంది ఈ విజయ దశమి రోజున అమ్మవారిని దర్శించుకున్నారు. శమీ వృక్షానికి పూజ చేసి శమీ పత్రాలను (జమ్మి ఆకులను) భక్తులు పరస్పరం పంచుకున్నారు. ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ తదితరులు ఉన్నారు.

ఈరోజు ఉభయ దాతలుగా రత్న హెూటల్ అధినేతలు శ్రీ పింగిలి సంపత్ రెడ్డి - సునీత దంపతులు.శుక్రవారం మధ్యాహ్న అమ్మవారికి శతఘటభిషేకం నిర్వహించారు తదుపరి సాయంకాలం గంటలు 07-00లకు దేవాలయ ప్రాంగణంలో అందంగా యేర్పాటు చేసిన కళ్యాణ మండపంలో జరిగిన శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం ఆద్యంతం భక్తులను ఒక దివ్యానుభూతికి గురిచేసింది. కళ్యాణం అనంతరం భగవత్ప్రసాదంగా భక్తులకు రుచికరమైన విందు ఏర్పాటు చేయడం జరిగింది. కళ్యాణం రోజు ఉపయుధాతలుగా మంచాల శ్రీకాంత్ కవిత దంపతులు మంచాల నవీన్ స్వప్న దంపతులు యాద కిషన్ శోభ దంపతులు మరియు రేగురి ఆంజనేయులు సరళ దంపతులు వ్యవహరించారు. ఈరోజు కళ్యాణోత్సవం వరంగల్ ప్రముఖ వ్యాపారవేత్తలు శ్రీ ఇరుకుల్ల నాగేశ్వరరావు శ్రీదేవి దంపతుల సౌజన్యంతో నిర్వహించబడింది.దేవీ నవరాత్రులలో పది రోజులగా అయితా గోపినాథ్ ఆద్వర్యంలో శ్రీ భద్రకాళీ భక్త సేవా సమితి ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ అశేష అన్నదానములు భక్తుల ప్రశంశలకు పాత్రమయ్యాయి. ఈ కళ్యాణోత్సవంతో 2025 శ్రీ భద్రకాళి దేవీ శరన్నవరాత్రుల ఉత్సవ పరిసమాప్తి జరిగింది. ఎన్సిసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా సమితి వారికిఈ దేవీ నవరాత్రులకు సహకరించిన దాతలకు, 1986 కిట్స్ రామ్ టెక్





బ్యాచ్ వారికి, నాయకులకు, అధికార, అనధికార, ప్రముఖులకు ముఖ్యంగా పోలీసు సిబ్బందికి మరియు మీడియా ప్రతినిధులు జరిపిన సేవలపట్ల దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు, ఎక్స్ అఫీషియో మెంబర్ పార్నంది నరసింహా మూర్తి కార్యనిర్వహణాధికారి రామల సునీత ధన్యవాదాలు సమర్పించారు.

# దసరా పండుగ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నపరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పరకాల పట్టణ కేంద్రంలోని అంగడి మైదానం నందు నిర్వహించిన దసరా పండుగ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా రిమోట్ కంట్రోల్ సహాయంతో బాణాసంచా ప్రదర్శనను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు.దసరా పండుగ చెడుపై మంచి గెలుపుకు ప్రతీక అని, ఈ పండుగను ప్రజలు ఐకమత్యంతో జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. సాంప్రదాయాలు, సంస్కృతి కొనసాగించడానికి ఇలాంటి పండుగలు ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, సామరస్యంతో సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు



# విజయదశమి రోజున శ్రీ వేంక టేశ్వర కాలనీలో ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం

## ఆర్ఎస్ఎస్ పవర్ హౌస్ లాంటిది...

## తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి....

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం శ్రీ వెంకటేశ్వర కాలనీ బస్తీ (అలుగునూర్) లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. అలాగే ప్రప్రదమంగా శాఖ కార్యకలాపాలను శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీలోని చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ శాఖ ను మొదలుపెట్టారు. ఇట్టి శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆవుల కుమార్ జి చిన్నారులకు సరదాగా ఆట, పాటలను నిర్వహించి , ఆర్ఎస్ఎస్ గురించి తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలో విజయదశమి రోజున నూతన శాఖ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందని ఆవుల కుమార్ అన్నారు . శాఖకు హాజరైన స్వయం సేవకులను ఉద్దేశించి ఆవుల కుమార్ మాట్లాడారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925 న విజయదశమి రోజున ప్రారంభించారని తెలిపారు. పదిమంది చిన్నపిల్లలతో మొదలుపెట్టిన ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి , దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారిందన్నారు. ఈ విజయదశమి కి ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భంలో శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఎటువంటి సభ్యత్వ నమోదు, ఐడెంటిటీ కార్డులు వంటివి లేకుండా ఆర్ఎస్ఎస్ వందేళ్లు దిగ్విజయంగా పూర్తిచేసుకుని ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా (ఎన్జీవో) ఖ్యాతిగాంచిన జాతీయవాద సంస్థ గా నిలిచిందన్నారు. . ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో అనుబంధ సంస్థలకు దారి చూపిందన్నారు. ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలకు విస్తరించిందనీ చెప్పారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ కు సర్ సంఘ చాలకులుగా పనిచేసిన ఎంతోమంది పెద్దలు ఆర్ఎస్ఎస్ ను ఒక మహా వృక్షం మాదిరిగా యావత్ భారతదేశం అంతటా విస్తరించడానికి తమ జీవితాలను ధార పోశారని తెలిపారు. రాష్ట్రీయ స్వయసే సంఘ్ శాఖలలో మొదటగా ధ్వజారోహణము, సూర్య నమస్కారములు, యోగ, , ఆటలు, కర్ర సాము, సుభాషితాలు, అమృత వచనాలు , సూచనలు, భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే ప్రసంగాలు, ఒకరితో ఒకరు సత్సంబంధాలు పెంచుకోవడం వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి. చివరగా ప్రార్థన వంటి విషయాలు నిత్యం జరుగుతుంటాయని ఆయన వివరించారు.ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసమని, హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా, భారత ప్రజలను భరతమాత రూపంగా భావించి , భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల కోసం , దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం , సమాజసేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్న స్వయం సేవకులు సంఘ్ పరివార్ నిర్మాణం చేపట్టారని తెలియజేశారు. సమాజంలోని రైతులు ,విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, న్యాయవాదులు, డాక్టర్లు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నో అనుబంధ సంస్థలను స్వయం సేవకులు ప్రారంభించారన్నారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్థ సేవ లక్ష్యంతో ముందుకు కొనసాగుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు పంచ పరివర్తన్ లక్ష్యం దిశగా కొనసాగుతున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా ఐదు అంశాలను స్వయం సేవకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక పవర్ హౌస్ లాంటిదని , ఒక పవర్ హౌస్ నుండి కరెంటు దేశంలోని అన్ని అవసరాలకు ఎలా ఉపయోగపడుతుందో ... ఆర్ఎస్ఎస్ కూడా అదేవిధంగా దేశం కోసం ఉపయోగపడే పని చేస్తుందన్నారు. ముఖ్యంగా వ్యక్తి సరైన వాడైతే సమాజం కూడా సరైన దిశలో ప్రయాణిస్తుందని తెలిపారు. ప్రధానంగా సంఘం నిర్వహించే శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణాన్ని చేస్తుందనీ, గంటసేపు శాఖలో జరిగే వివిధ కార్యక్రమాల తో వ్యక్తి వికాసం కోసం కృషి చేస్తుందన్నారు. . హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశాన్ని ప్రపంచంలోనే గురువు స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.శ్రీ వెంకటేశ్వర కాలనీ ( అలుగునూరు) శాఖ కొత్త శాఖ ప్రారంభంలో తరుణ20మంది, బాల13మంది, శిశు 2,మహిళ15 లతో పాటు తిమ్మాపూర్ మండల ఉప ప్రముక్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు పాల్గొన్నారు.

# మహాత్మ మన్నించు .... !!!

## గాంధీ జయంతి నాడు ఏరులై పారిన మద్యం, మాంసం విక్రయాలు

## మొద్దు నిద్ర నటిస్తున్న అధికార యంత్రాంగం

## మీడియాను సైతం వశపరచుకున్న ఎక్సైజ్ అధికారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

అంతర్జాతీయ అహింసా దినోత్సవం, గాంధీ జయంతి రోజున ప్రభుత్వ అధికారులు పాలకుల అండదండలతో యదేచ్ఛగా మద్యం, మాంసం విక్రయాలు కొనసాగాయి. జాతీయ నిషిద్ధ రోజుల్లో మద్యం, మాంసం విక్రయాలు వినియోగం జరుపకూడదనే నిబంధనల కు అధికారులు, వ్యాపారులు పాతరేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతో గాంధీ జయంతి రోజున చోడవరంలో పబ్లిక్ గా మద్యం, మాంసం ఏరులై పారింది. మద్యం దుకాణాల కు ముందు రోజే అధికారులు సీజ్ చేసినప్పటికీ అదే దుకాణాల నుండి మద్యం అమ్మకాలు కొనసాగడం ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో చోడవరం సర్కిల్ ఎక్సైజ్ ఉన్నతాధికారి ఒకరు దసరా మామూళ్ల పేరుతో మీడియా మిత్రులకు మద్యం ఫుల్ బాటిల్ కొంత నగదు కవర్ లు ముట్టజెప్పి, వశపరచుకున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో ప్రభుత్వాధికారులు అనధికార మద్యం విక్రయాలు మాంసం దుకాణాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.





# పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం వనభసింగి పంచాయతీ వనభసింగి లో సర్పంచ్ వండడేబు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్, ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో పంచాయతీ భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్దే ద్యేయంగా రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత అభివృద్ధి పనులు సరేవేగంగా జరుగుతుందని,పంచాయతీ భవనం లేక పిల్లలు అనేక ఇబ్బందులకు పడి పరిస్థితి ఉండేదాని కానీ టీడీపీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అంగన్వాడీ భవనానికి మోక్షం కలిగిందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి కొంతెరి జాగత్రాయ్ మాట్లాడుతూ గత వైసీపీ జగన్ ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు తెలిసిన మరుక్షణమే సమస్యలను పరిష్కరించే గొప్ప ప్రభుత్వం కూటమి ప్రభుత్వం, రేపు ఆటో డ్రైవర్ 15,000 రూపాయలు వారి అకౌంట్లోలో జమ అవుతాయి, రాష్ట్ర ప్రజలందరు గమనించగలనీ అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు ఆర్ శ్రవణ్ కుమార్, టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్,ఉప అధ్యక్షులు పి కామేశ్వరరావు, సర్పంచ్ వి లక్ష్మణ్,మండలఉప కార్యదర్శి బి రామారావు, జనసేన మండల కార్యదర్శి జి సతీష్,గ్రామ నాయడు జి సోనాదోర్,జి ఆనంద్ బూత్ ఇంచార్జ్ పి శంకర్,పంచాయతీ అధ్యక్షులు డి తిరుపతి,పేసా అధ్యక్షులు ఎం రామచంధర్,వార్డ్ నెంబర్ బి తిరుపతి, పి కఘుపతి, జి దశరధి,గ్రామస్తులు జి సింహాద్రి, కె వెంకట్ రావు, కె సీతారాం,ఎం శ్యామ్,వి కార్తీక్, కె ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎన్ సూర్యనారాయణలు పాల్గొన్నారు.



# పండగ రోజున కూడా ఆగని అన్నదాన కార్యక్రమం

## 1623 రోజులుగా దాతల సహకారంతో

## పేదలకు అన్నదాన సేవలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



అన్నం పరబ్రహ్మ స్వరూపం మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1623 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా విజయదశమి సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో ఇంటర్నేషనల్ కరాటే మాస్టర్ కరీంనగర్ వాస్తవ్యులు ఎస్.సంపత్ కుమార్ నిర్మలా దేవి మరియు వీరి కూతురు సుకృతి మేఘమాల గార్లు, వెంకటరావుపల్లి వాస్తవ్యులు నక్క సంతోష శ్రీకాంత్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నాగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ వేడుకలు

## రావణ ప్రతిమకు నిప్పంటించిన మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రావణవద కార్యక్రమాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో ఉరుసు రంగలీల మైదానం తర్వాత పెద్దఎత్తున ఈ రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు.
గురువారం విజయదశమి రోజున సాయంత్రం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు కరుణాకర్ బృందంతో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణాసంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. దసరా పండుగ రోజున పాలపిట్టలను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.
నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఆనాడు రావణుడు సీతను అపహరించి చేస్తున్న ఆగడాలను అరికట్టడానికి శ్రీరాముడు రావణుడిని సంహరించారని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. రంగసాయిపేటలో ఇంత పెద్ద ఎత్తున రావణవద కార్యక్రమాన్ని గత 41 సంవత్సరములుగా నిర్వహిస్తున్నందుకు ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా లైటింగ్ సౌకర్యంతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సంవత్సరం కొత్తగా ఎల్ఈడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.
దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ స్థానిక పెద్దలందరి సహకారంతో ఈ రావణవద కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర డిపార్ట్మెంట్ల ద్వారా అన్ని ఏర్పాట్లు చేయించినందులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి లకు ప్రత్యేక



ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ముందు ముందు కూడా ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ రావణవధ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయకులు మంతెన సునీత, మీసాల ప్రకాష్, దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, మడుపోజు రామ్మూర్తి, శంకేసి వెంకటేశ్వర్లు, భక్కి వంశీ, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, ఏలుగు అశోక్, పస్తం బిక్షపతి, పాకాల రాజేందర్, కంచ రమేష్, గుండు నవీన్ కుమార్, వంగరి శ్రీనివాస్, ఆడెపు రఘు, దేవునురి వెంకటేశ్వర్లు, కన్నబోయిన కుమార్, అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# ముదిగొండలో బీజేపీ మండల సమావేశం నిర్వహణ

**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 3.**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ముదిగొండ మండల బీజేపీ పార్టీ ఆఫీసులో శుక్రవారం మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు అల్లిక శ్రీకాంత్ ఆధ్వర్యం వహించారు. నేతలు మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో ప్రతి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలతో పాటు గ్రామ పంచాయతీ వార్డుల్లో కూడా బీజేపీ అభ్యర్థులు బరిలో దిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్వాల నరసింహారావు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలాన్ని పెంచుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధించడానికి ప్రతి కార్యకర్త శ్రద్ధ చూపాలని సూచించారు. సమావేశంలో సీనియర్ నాయకులు వెంకయ్య, మెట్టెల వినయ్‌కుమార్, గోవర్ధన్ రెడ్డి, రంగయ్య, వెంకన్న, గడ్డం యాదగిరి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల ప్రతిభ

## విజయదశమి సందర్భంగా 6 ఆడుగుల రావణాసురుని ప్రతిమ ఏర్పాటు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 21వ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ తారకరామా వీధిలో విజయదశమి సందర్భంగా కాలనీలోని చిన్నారులు తాము సైతం దీంట్లో తక్కువ కాదని ఆరడుగుల రావణాసురుని ప్రతిమను చిన్నారులు వారి ప్రతిభతో వార్డులోని పెద్దల సహకారంతో తయారుచేసి వద కార్యక్రమం చేశారు. ఈ చిన్నారులు నిర్వహించిన రావణ వధ స్థానిక ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమాన్నీ నిర్వహించిన చిన్నారులను కాలనీవాసుల తో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమం లో అక్కిన వెంకటేశ్వర్లు, గాదె ప్రభాకర్, బింగి సాగర్, మింగి భాస్కర్ వనమా హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

**రంగలీల మైదానంలో 70 అడుగుల రావణ ప్రతిమ దహనం.**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.**

**వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీమతి కొండ సురేఖ, శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని ఉర్స్ రంగాలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్,నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి సలిమాలతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి , రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది తలలతో కూడిన 70 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్ల గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ప్రాంగణమంతా మార్మోగింది. అంతకుముందు కరీంబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్టించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానికి చేరుకున్నారు. అనంతరం షమీ పూజ, పాలపిట్ట దర్శనం నిర్వహించారు. వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రాణిరుద్రమ్మ, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు. చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి కులంకశంగా వివరించారు. రంగలీలా మైదానంలో భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంపై మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి, నగర మేయర్ తో కలసి రంగశాయిపేట, కొత్తవాడ, తోట మైదానం ఆప్రాంతాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ, జలగం అనిత, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిడబ్ల్యూఎంసీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ముదిగొండ ఫోటో వీడియో గ్రాఫర్ల నూతన కమిటీ అధికారులకు మర్యాదపూర్వక కలయిక

**ముదిగొండ, నీలగిరి వార్త అక్టోబర్ 3:**

ముదిగొండ మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆగస్టు 8న ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో, కొత్త కమిటీ సభ్యులు బుధవారం మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి, సంఘం వివరాలను, కార్యకలాపాలను తెలియజేశారు.
అసోసియేషన్ ప్రతినిధులు మండల రెవెన్యూ అధికారి సునిత ఎలిజిబెత్, మండల అభివృద్ధి అధికారి (ఇంచార్జి) భాస్కరరావు, ముదిగొండ పోలీస్ స్టేషన్ సీఐ వడ్డేబోయిన మురళిని కలిశారు. అధికారులందరూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, అసోసియేషన్ సభ్యులు అధికారులను కోరుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫోటోగ్రాఫర్ల కెమెరా సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, సంఘ సభ్యులకు అవసరమైన అన్ని విధాలా సహకారం అందించాలని కోరారు.



# రావణాసుర వద దసరా వేడుకల్లో ఉచిత మంచినీరు అందజేత

**వెంశెట్టి. రమాదేవి-శ్రీనివాస్ దంపతులు మంచినీరు అందజేత**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం నర్సంపేట గ్రామం, మండలంలో అంగడి సెంటర్ వద్ద శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రా జాకాచార్య సత్య సంకల్పులు శ్రీ చిన జీయర్ స్వామి వారి మంగళషాషనాలాతో దసరా ఉత్సవాల్లో భాగంగా రావణాసుర వద క్రాకరి టపాసులు బాంబులతో మారుమోగే ఇట్టి చూపరులకు ఆనందంగా తిలకించడానికి వచ్చే నర్సంపేట పట్టణ చుట్టూ ప్రక్క గ్రామాల్లోని ప్రజలు భక్తులు లక్షల సంఖ్యలో వస్తున్న వారికి శ్రీ వెంశెట్టి. రమాదేవి శ్రీనివాస్ దంపతులు వికాస తరంగిణి వైస్ ప్రెసిడెంట్ బాధ్యులు గత 15 సంవత్సరాల నుండి ఉచిత మంచి నీరు సందర్శకులకు అందజెస్తున్నారు, ఈ వేడుకల్లో వికాస తరంగిణి బాధ్యులు దాస్యం. రంగనాధ స్వామి కార్యదర్శి, రూపావతి సభ్యులు పాల్గొన్నారు, అందరికి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపి అభినందనలు చెప్పారు, కార్యక్రమం లో ముమ్మందు జమ్మి పూజలో ప్రజలు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ల అమలుకై ఎన్నో విధాలుగా ముందడుగు వేసిన ప్రభుత్వం

**కోర్టు కాదంటే పార్టీపర రిజర్వేషన్లు ఆలోచన పట్ల వెనకడుగు వేసినట్లే**

**బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్**

స్థానిక ఎన్నికల్లో విద్య ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,రాష్ట్ర అఖిలపక్ష నేతల సంపూర్ణ సహాయ సహకారాలతో పలు మార్లు ఉభయ సభల్లో ఏకగ్రీవంగా బిల్లులను, ఆర్డినెన్స్ లను ఆమోదించి గవర్నర్ గారికి,రాష్ట్రపతి గారికి,కేంద్ర ప్రభుత్వానికి పంపిన బిల్లుల ఆమోదం, ఆర్డినెన్స్ ల ఆమోదం గత కొన్ని నెలలనుండి లభించక పెండింగ్లో ఉన్న విషయం విధితమే అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాధన్న సుప్రీం కోర్టు విధించిన ఆంక్షలు ఉన్నందున,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం తెలినందున,సుప్రీం కోర్టు విధించిన పరిమితిని పెంచుతూ ,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 నీ జారి చేసి ఎట్టకేలకు ఎన్నికల షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని,ప్రత్యేక జీవో 9 చట్ట విరుద్ధమని కొంతమంది కోర్టును ఆశ్రహించగా,హైకోర్టు ధర్మాసనం అక్టోబర్ 8 న విచారణ జరుపుటకు నిర్ణయించడం జరిగిందని నరేందర్ అన్నారు. రిజర్వేషన్ల అమలుకు రాష్ట్రంలో అఖిలపక్ష పార్టీలు,దాదాపుగా నేతలందరూ మద్దతు తెలుపుతున్నప్పటికి, రిజర్వేషన్లు చట్టబద్ధంగా,శాస్త్రీయంగా అమలుకు నోచుకోవడం లేదని,అక్టోబర్ 8 న హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తె, పార్టీపర రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు తరచుగా ప్రకటించడం పట్ల బీసీ వర్గాలు అసంతృప్తి వ్యక్తం పరుచున్నారని,అలాగే కేసు కోర్టులో విచారణలో ఉండగానే ,ఎలా ఎన్నికలు. షెడ్యూల్ విడుదల చేశారని,దసరా తదుపరి బీసీ గర్జన సభ నిర్వహిస్తామని, ఎన్నికల్లో ఎవరికి వారు పార్టీ జెండా ఎగురవేసి తీరుతామని,కోర్టు కేసు రిజర్వేషన్ల విషయంలో మొదటి నుండి ముందడుగు వేసిన నేతలు,పార్టీలు ,ఈ నెల 8 న కోర్టు విచారణ లోపున గవర్నర్ గారిని ఒప్పించి చట్టబద్ధంగా,శాస్త్రీయంగా రిజర్వేషన్లు అమలు జరిగేలా,ఎన్నికలు చిక్కుల్లో పడకుండా సజావుగా జరిగేలా కృషి చేయాలని అఖిలపక్ష నేతలకు నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# ఐవీఎఫ్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా అలాయి భలే కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా అలాయి భలే కార్యక్రమం పట్టణ ఐవీఎఫ్ కార్యాలయంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కుక్కుటకు చంద్రశేఖర్ మరియు పట్టణ అధ్యక్షులు చీకటిమల్ల రాములు కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ కోశాధికారి జంగాల హనుమంతరావు జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కుకుటపు చంద్రశేఖర్ , రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య అర్థం నవీన్, కుకుటపు అశోక్, నాళ్ల నరసింహ పులిగిల్ల సత్యనారాయణ. మరియు సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గుంజపడుగు హరిప్రసాద్ ను జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల చేయడం జరిగింది.

ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని నియామక ఉత్తర్వులలో వారు పేర్కొనడం జరిగింది.కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం చేయాలని అలాగే బిసి ఉద్యమాన్ని సైతం ముందుకు తీసుకెళ్లాలని జాగృతి చేపట్టే సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలని వారు సూచించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నామీద ఎంతో నమ్మకంతో జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారు వారి నమ్మకానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం మరియు జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కవితక్క నాయకత్వంలో వారు ఇచ్చే ప్రతి సూచనలను సలహాలను పాటిస్తూ కరీంనగర్ జిల్లాలో నాయకులందరినీ కలుపుకొని జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన కవితక్క కి మరియు నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన లోయపల్లి నర్సింగ్ రావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నయిం కు, కామారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు ఇలియాస్ కి టదసరాఊ విజయదశమి శు భాకాంక్షలు తెలిపిన మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు. వారితోపాటు అక్కాపూర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్ బొంబోతుల స్వామి గౌడ్, కామారెడ్డి వ్యవసాయ శాఖ కమిటీ డైరెక్టర్ కొత్త అరవింద్, సొసైటీ డైరెక్టర్లు కిషన్ గౌడ్, బాల్ రాజు, భూపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, మాజీ ఎంపీటీసీలు, రేణ చంద్రు నాయక్, కడెం నారాయణ, బుద్ధి మల్లయ్య, శ్రీనివాసచారి, మాజీ సర్పంచులు మద్దెల రాజు, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, దేవిసింగ్, భాస్కర్, సంతోష్, సంతోష్, మాజీ ఉపసర్పంచ్లు లక్యా నాయక్, నవీన్ రెడ్డి, నవీన్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి కెలోత్ స్వామి, మండల పొడు భూముల కమిటీ చైర్మన్ కొమురయ్య, అధ్యక్షులు లక్ష్మీరాజం, పి. నరేష్, వార్డ్ మెంబర్ సంజీవ్, సాయికుమార్ గౌడ్, ఎడ్డయ్య, రమేష్, రాజు నాయక్, సురేష్, శేఖర్ యూత్ నాయకులు రాజు, నరేష్, సన్నీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గాంధీ 156వ జయంతి వేడుకలు రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ.సలీం

**కామారెడ్డి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 156 వ జయంతి**

కామారెడ్డి పట్టణంలోని గాంధీ గంజ్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండతో సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా రవికుమార్ అనే వికలాంగునికి పూలమాలతో సత్కరించి వికలాంగులకు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఎల్లవేళలా సహాయ పడుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సహా చట్ట పరిరక్షణ కమిటీ అధ్యక్షులు శివపూజ లిబ్బయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జోనల్ న్యాయ సలహాదారులు ఇక శ్రీనివాసరావు మరియు మాన హక్కుల సహాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్,అనిల్ కుమార్, అన్వర్ గౌరీ తదితరులు 156 వా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచమంతా అహింస ముందుకు సాగాలని హింస ఏ ఆయుధంగా పోరాటాలు చేయాలని మాత్మ గాంధీ లాంటివాళ్ళు కోరగా,కాని భారతదేశంలోనే కాక వివిధ దేశాలలో ప్రజలు హత్యలు అత్యాచారాలు నేరాలు స్కాములు మొదలైన వాటితో ముందుకు సాగుతున్నారు. ఐక్యరాజ్యసమితి మహాత్మా గాంధీ జయంతిని సందర్భంగా ఈరోజును ఇంటర్నేషనల్ నాన్ వైలెన్స్ డేగా ప్రకటించి గుర్తించింది కనుక ప్రజలు అహింసతో ముందు సాగుతూ న్యాయాన్ని గెలిపించడానికి ప్రయత్నించాలని కోరారు.





# కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**





కామారెడ్డి పట్టణంలో గురువారం అర్ధరాత్రి కత్తిపోట్లు కలకలం రేపాయి. పది రోజుల పాటు ప్రశాంతంగా సాగిన నవరాత్రి ఉత్సవాలు కత్తిపోట్లతో ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారి తీశాయి.కామారెడ్డి పట్టణ సెంటర్ పాయింట్ అయిన పాత బస్టాండ్ ఏరియాలో ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. పాత బస్టాండ్ ప్రాంతంలో దుర్గానవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారికి ఉద్వాసన పలికిన అనంతరం పలు చోట్ల దాండియా ఆడారు. దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రూపులకు చెందిన యువకులు మద్యం మత్తులో ఒకరిపై ఒకరు పరస్పరం దాడి చేసుకున్నారు. కొందరు యువకులు వెంట తెచ్చుకున్న కత్తులతో దాడికి పాల్పడటంతో ఉద్రిక్తత చేసుకుందిఆస్పత్రికి తరలించిన పోలీసులుదాడిలో ఐదుగురు యువకులకు మెడ, పొట్ట, వీపు భాగాలలో గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం పోలీసులు జీజీహెచ్?కు తరలించారు. క్షతగాత్రులను రాహుల్, మణిరాజు, మణికంఠం, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. జీజీహెచ్? ఎదుట మళ్లీ రెండు గ్రూపుల మధ్య గొడవ జరగడంతో పోలీసులు చెదరగొట్టారు.కామారెడ్డి సిఐ నరహరి, బిక్నూర్ సిఐ సంపత్ భారీ ఎత్తున పోలీస్ బలగాలతో సంఘటన స్థలానికి వెళ్లి ఆందోళనకారులను చెదరగొట్టారు,. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా పంచముఖి హనుమాన్ ఆలయంలో విజయదశమి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



విజయదశమి ని పురస్కరించుకొని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ,ఈవో ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు. కామారెడ్డి పట్టణంలోని పంచముఖి హనుమాన్, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో వేద పండితులు కేదార్నాథ్ శర్మ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కిషన్ రావు, ఈవో శ్రీధర్ రావు మాట్లాడుతూ కామారెడ్డి పంచముఖి హనుమాన్ కాలనీ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేద పండితులు కేదార్నాథ్ శర్మ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు చేయడం జరిగిందని తెలిపారు.నేడు దసరా పండుగ పురస్కరించుకొని ఆలయానికి బాలాజీ జ్యువెలర్స్ శ్రీనివాస్ రెండు హుండీలను, కస్తూరి శ్రీనివాస్ రెండు హుండీలను ఇవ్వడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి, శంకరయ్య, భీమ్ రాజు, గంగామణి, ఆలయ అర్చకులు శ్రీనివాస ప్రసాద్ ,భీమ్ సేన్, రవిశర్మ, రంజిత్ భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు - బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహాత్మ గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాట్లాడుతు గాంధీ సేవలు ఎనలేనివి జాతిపిత అహింస వాదంతో దేశానికి స్వతంత్రం తెచ్చిన నేత అని అన్నారు రెండో ప్రధానిగా దేశానికి సేవలందించిన లాల్ బహుదూర్ శాస్త్రి సేవలు మరువలేనివి అన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి కలలుగన్న దేశాన్ని తయారు చేసేందుకు బిజెపి ప్రభుత్వం లో మోదీ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ కటకం శ్రీనివాస్ పిన్నింటి హనుమాన్లు గుంటి కనకయ్య అన్నం నరసయ్య, జగ్గాజీ రాజశేఖర్ బచ్చు వంశీ, డాక్టర్ వెంకన్న బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# 24 గంటల్లో నిందితుల అరెస్ట్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మద్యం మత్తులో ఇద్దరు యువకుల పై విచక్షణరహితంగా దాడి చేసిన నిందితులను ఇరవై నాలుగు గంటల్లో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో పాల చెట్టు ప్రాంతంలో గురువారం రాత్రి ద్విచక్ర వాహనం పై ఉన్న పచ్చిక రవితేజ, బండ రాకేష్ ల పై అటుగా వచ్చిన ఆటోలో ఉన్న ఆరుగురు యువకులు దాడి చేసినట్లు శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో రవితేజ తలకు గాయం అయినట్లు తెలిపారు. ఆటో యు టర్న్ చేసుకునే సందర్భంలో అక్కడ ద్విచక్ర వాహనం పై ఉన్న యువకులు ఆటోకు అడ్డు వచ్చినట్లు చిన్న పాటి విషయానికి ఘర్షణకు దిగినట్లు తెలిపారు. ఆటోలో ఉన్న యువకులంత కలిసి కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటోలో వచ్చి దాడి చేసిన ఆరుగురు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నలుగురు నిందితులను పట్టుకున్నట్లు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.




# అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి

**పోటీ చేసే అవశాఖం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకోవాలి**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం**

**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా నేడు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా లోని నాలుగు అసెంబ్లీ ల వారిగా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సంసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుందని, అవకాశం ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ సూచించారు. ఒక వేళ రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అవశాఖం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. బీజేపీ కార్యకర్తలు ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను, నరేంద్ర మోదీ గారి సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.



# సొంత గ్రామం మల్కపేటలో దసరా వేడుకలో చల్మెడ

**డప్పు చప్పుడులతో గ్రామస్తులతో ఊరేగింపుగా గ్రామదేవతలకు పూజలు**

**నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గురువారం దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. సొంత గ్రామమైన మల్కపేటకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై గ్రామస్తులతో కలిసి దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డప్పు చప్పుడులతో గ్రామ దేవతలకు ఊరేగింపుగా వెళ్ళి మొక్కులు చెల్లించుకుని, ఆయుధ పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయదశమితో ప్రతి ఒక్కరికి విజయం చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ వేడుకలో కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు అరె మహేందర్, జవ్వాజి అంజయ్య, దేవయ్య, కట్ల బీరయ్య, ఉత్తం శ్రీనివాస్, సింగటి బీరయ్య, ఎదురుగట్ల అంజయ్య, రాజు, బొల్లారం తిరుపతి, సాకాలి బాలయ్య, లక్ష్మీపతి, చారి, శేఖర్, మల్లేశం, నాగరాజు, గణేష్, ఆదర్శ్, రాజు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గిరిజనులు అంటే అంత నిర్లక్ష్యం ఏమి!?

### మేము మనుషులం కామా!?

### అడవిలో జంతువులకు ఉన్న విలువ గిరిజనులపై లేదు!?

### ఆందోళనలు చేస్తేనే రోడ్లు నిర్మిస్తారా!

### జల దీక్ష చేపట్టిన గిరిజనులు!?

**మాడుగుల/చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మేము మనుషులం కామా! అడవిలో జంతువులకు ఉన్న విలువ గిరిజనులపై లేదు! ఆందోళనలు చేస్తేనే రోడ్ల నిర్మిస్తారా! అంటూ గిరిజనలు వినూత్న రీతిలో రోడ్ల కోసం ఆందోళన చేపట్టిన సంఘటన అనకాపల్లి జిల్లా లో చోటు చేసుకుంది. అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలంలోని శంకరం పంచాయతీలోని అసం పూర్తిగా నిలిచి పోయిన రోడ్లను నిర్మించాలంటూ గిరిజనులు శుక్రవారం జల దీక్ష చేపట్టారు. మండలంలోని గిరిజన గ్రామాలైన తాడి వలస.గోప్పూరు.రాయిపాలెం. రాజం పేట.వెలగలపాడు. కోత్తవలస.మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లుసౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస మామిడిపాలెం.గెడ్డలుపై బ్రిడ్జిలను.నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన గిరిజనులు శుక్రవారం తాడివలస గెడ్డలో జలదీక్ష చేపట్టారు విరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ,మండల కార్యదర్శి ఇరట నరసింహ మూర్తి,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాద్యాక్షులు కె భవానీ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి టి దోర మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు గెడ్డలపై బ్రిడ్జిలను నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు గెడ్డలో కూర్చుని పవన్ కల్యాణ్ మాగ్రా మాలకు రోడ్లు సౌకర్యం కల్పించండి మహప్రభో! అంటు చేతులు ఎత్తి దండం పెడుతు పెద్ద ఎత్తున నిర్సన తెలపడం చూస్తుంటే ఈ గ్రామ ప్రజలు ఎలా ఇబ్బందులు పడుతున్నారో అర్థమవుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,30 తోమ్మిది కోట్ల ముప్పైలక్షల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు,నమ్మ బలికి కోంత మేరకు పనులు చేసి, ఎన్నికలయ్యి సంవత్సంన్నర అయిన కనీసం పట్టించు కోలెదన్నారు. ఈ ప్రభుత్వం.వచ్చిన తరువాత మరల పాత పనులను రద్దు చేసి ఉపాధి హామీ, నాబార్డు నిదులతో కోత్తగా 11 కోట్లురూపాయలతో. అంచనా రూపం నుంచి నివేదికను కూటమి ప్రభుత్వనికి ప్రతి పాదనులు పంపించి నట్లు అధికారులు చేబుతున్నారని తెలిపారు. కోండనాలుకకు మందు వేస్తే వేస్తే ఉన్న నాలుక ఉడిందని గత ప్రభుత్వాన్ని,కాదని కూటమి ప్రభుత్వంకు ఓటు వేస్తే



గిరిజన ప్రజలు సమస్యలు గాలికి వదిలే సారని తెలిపారు. వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిణీలను, బాలింతలను,డోలిలు కట్టి మోసుకు వెళ్ళవలసి వస్తుందని, ఆవేదన వ్యక్తపరిచారు. చిన్న పిల్లలు స్కూలుకు వెళ్ళలన్న ముసలి వారు ఆసు పత్రికి వెల్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,గోట్టి వాడ నుండి కోత్త వలస, వెలగల పాడు, గోప్పువూరు, తాడి వలస మీదుగా రాయిపాలెం, రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం, తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజన ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు. ఎక్కడ పది ఇల్లులు ఉంటే గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామ్న ఉప ముఖ్యమంత్రి పవన్.కల్యాణ్ వాగ్దానం నెరవేర లెదన్నారు. గత సంవత్సరం,కోత్త వలస గెడ్డ 108 దాట లేక అక్కడి అక్కడె గిరిజన యువకుడు చని పోయారని తెలిపారు. తాడి వలస గెడ్డ దాటలేక గర్భిణీ గెడ్డ లోనె ప్రశ వించిందని తెలిపారు,వర్ష కాలం వస్తే గెడ్డలు దాట లెక, రోడ్లు సౌకర్యాలు లేక 108, 104 వంటి సౌకర్యాలు పూర్తిగా అందడం లేదన్నారు. 79 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా, తాతలు మారినా గిరిజనులు బ్రతుకులు మారడం లెదన్నారు, అడవిలో జంతువులకు,ఉన్న విలువవైన,గిరిజనులకు లేదన్నారు,వెంటనే ఈగ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని,లేక పోతే దశలు వారిగి ఆందోళనలు ఉద్రుతం చేస్తామని గిరిజనులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో శంకరం పంచాయతీ సర్పంచ్ యస్ రమేష్, యడ్ల కోండలరావు, గోట్టురుఅప్పారావు, సాగర ఈశ్వరావం,సోలం చంద్ర, గిన్నెపల్లి సన్యాసమ్మ, సూమర్ల చంటి, గురువుల క్లిష్ట మూర్తి, సోమల నరసింహన్ మూర్తి, ఉండూరు ఈశ్వరావు,సోమల నరసింహారావు. జన్నిచిన్నారావు. సన్యాసమ్మ. సోలంమంగ కృష్ణ మూర్తి.సాగరి.ఈశ్వరరావు, యస్ రాము, వంతలగంగరాజం, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన గుడిసె సదానందం కు సన్మానం

### జూనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యక్షులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందంను న్యాయవాదులు శాలువాలతో ఘనంగా బార్ అసోసియేషన్ హాల్లో సన్మానించారు అనంతరం వేములవాడ ఇన్చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ ను మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి నూతన బార్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య తదితరులున్నారు.



# అధికారుల ఆదేశాలు బేఖాతరు

### నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు

### మౌనం దాల్చిన అధికారులు

**చీడికాడ నీలగిరి వార్తా ప్రతినిధి**

ఈ ఏడాది దసరా గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో మద్యం మాంసం ప్రియులకు ఇబ్బందిగా మారింది అనుకుంటే పొరపాటే. నిబంధన ప్రకారం గాంధీ జయంతి రోజు మద్యం మాంసం విక్రయాలు నిలిపివేయాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు దండోరా సైతం వేయించారు. అయినప్పటికీ కోడి మాంసం విక్రయదారులు దర్జాగా దుకాణాలు తెరిచి కోళ్లను కోసి మరీ విక్రయించారు, మేకలను సైతం వధించి వాటాలుగా వేసి విక్రయించిన సంఘటనలు చీడికాడ మండలంలో చోటుచేసుకున్నాయి. మండలంలోని పలు ప్రధాన గ్రామాల్లో మాంసం విక్రయాలు జోరుగా యధావిధిగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మండలంలో ఎక్కడ అమలు కాలేదు అనడానికి ఇదే నిదర్శనగా చెప్పవచ్చు. యధావిధిగా మాంస విక్రాలు జరుగుతున్న వాటిని నిరోధించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక మద్యం అంటే వేరే చెప్పనక్కరలేదు. ముందు రోజే మందుబాబులు కొంతమంది కొనుగోలు చేసినప్పటికీ, మరుసటి రోజు బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జోరంధాయి. ప్రతిరోజు జరిగే విక్రయాలకన్నా గాంధీ జయంతి దసరా ఒకే రోజు కావడంతో బెల్ట్ షాపుల్లో అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. బెల్ట్ షాపు నిర్వాహకులు గాంధీ జయంతి అని తెలిసి వారు తీసుకువెళ్లే మందుకొన్న అధికంగా తీసుకు వెళ్లడం అధిక ధరకు విక్రయించడం జరిగినప్పటికీ మందు ప్రియులు బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి దర్జాగా కొనుగోలు చేసిన సంఘటనలో మండలంలో చోటుచేసుకున్నాయి. ఈ సంఘటన చూస్తుంటే మండలంలో ప్రభుత్వ ఆదేశాలు ఏ విధంగా అమలు జరుగుతున్నాయో ఇట్టే అర్థమవుతుంది. ప్రభుత్వ ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలుపరచని అధికారులపై అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తారో వేచి చూడాల్సిందే.



# నల్లరాయి క్వారీ బ్లాస్టింగ్ ల నుండి గ్రామాన్ని కాపాడండి

### - బాధిత గ్రామస్తులు వినూత్న రీతిలో నిరసన

**రోలుగుంట/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

క్వారీ పేలుళ్ల వల్ల తమకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని గిరిజనులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు.మహాత్మ నల్లరాయి క్వారీ బ్లాస్టింగ్ ల నుండి గ్రామాన్ని కాపాడాలంటూ దళితులు గిరిజనులు, పేదలు, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూమాల వేసి వినతి పత్రాన్ని ఇచ్చి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం సర్వవరం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్216. 231.232.లో 4.79 యాక్టర్ విస్తీర్ణంలో ఎల్ రాజు రోడ్డు మెటల్. బిల్డింగ్ స్టోన్ నల్లరాయి తీసేందుకు అనుమతులు పొందారన్నారు. ఈ క్వారీ ఆనుకొని రాజన్నపేట. గదభపాలెం గ్రామాల్లో 300 మంది పి వి టి జి. గదభ, భగత. దళితులు. ఇతర పేదలు జీవనం సాగిస్తూ ఉన్నారు. ఈ క్వారీ భారీ బాంబ్ బ్లాస్టింగ్ ల వల్ల 40 ఇండ్లు బీట్లు వారి పోయాయి. రామాలయం గుడి సైతం బీటలు వారి పోయింది. భారీ శబ్దానికి. టీవీలు పగిలిపోతున్నాయి. బ్లాస్ట్ చేసే సమయంలో చిన్నపిల్లల గుండెలు అదిరిపోతున్నాయనీ. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కి. నర్సీపట్నం ఆర్డీవో కి. ఫిర్యాదు చేయగా నర్సీపట్నం మైనింగ్ అధికారి. క్వారీని పరిశీలన చేశారు. ఫిర్యాదు చేసిన ఇల్లులు మాత్రం పరిశీలన చేయలేదు. రోలుగుంట మండల రెవెన్యూ అధికారి గత నెల 8 న స్వయానా బాంబ్ బ్లాస్టింగ్ తో బీటలు వారిని ఇళ్లను స్వయంగా పరిశీలించారు. నేటికీ పరిశీలన చేసిన రిపోర్టు ఉన్నతాధికారులకు పంపించలేదు. తక్షణమే పరిశీలన చేసిన రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించి తమకు న్యాయం చేయాలని. మహాత్మ గాంధీకి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. మహాత్మ నల్లరాయి క్వారీ బాంబ్ బ్లాస్టింగ్ నుండి మా గ్రామాన్ని. కాపాడి క్వారీ మైనింగ్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలని గిరిజనులు దళితులు పేదలు చేతులు జోడించి వేడుకోన్నారు. తక్షణమే పరిశీలన చేసిన రిపోర్టుని బహిర్గతం చేయకపోతే నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద గిరిజనులు అంతా ఆందోళన నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యులు బోనంగి రామ లక్ష్మి. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. మహిళా సంఘం నాయకులు ఏం కృష్ణవేణి, రైతు సంఘం నాయకులు.ఇర్ల రాంబాబు, నువ్వలా సత్తిబాబు పాల్గొన్నారు.



# అవినీతికి అడ్డా గా మారిన వేములూరు పంచాయతీ

### నిధులు గోల్ మాల్ అయ్యాయంటున్న గ్రామస్తులు !?

### సభ్యుల మాటకు విలువలేదు కార్యదర్శి దే అంతా ??

### ఆగ్రహించిన సభ్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు

### ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆజ్ఞలు

### విచారణ కమిటీని నియమించిన డివిజనల్ పంచాయతీ అధికారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం వేములూరు గ్రామ సచివాలయం అవినీతికి అడ్డాగా మారిందని నిధులు గోల్మాల్ అయ్యాయని వార్డ్ సభ్యులు , గ్రామస్తులు గత నెల 16వ తారీఖున శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుకి ఫిర్యాదు చేశారు. శాసనసభ్యులు ఉన్నత అధికారులకు విచారణకు ఆదేశించారు.శుక్రవారం వేములూరు సచివాలయంలో నిధులు అవకతవకలపై కార్యదర్శి మద్దుల వెంకటేష్ పై ఈవో పి ఆర్ డి ప్రకాష్ ఇద్దరు కార్యదర్శులు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు సమక్షంలో విచారణ జరిగింది. వార్డు సభ్యులు మాట్లాడుతూ . 2023-2024 -2025 ఆర్థిక సంవత్సరంలో నిధులు సెంట్రల్ గవర్నమెంట్ నిధులు ఓన్ ఫండ్స్ నిధులు కలిపి కోటి రూపాయలు జమ ఖర్చుల మీద పాలకవర్గ సభ్యులు కమిటీ దృష్టికికి తీసుకొచ్చారు. వార్డు సభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామంలో చేసిన పనుల. విషయంలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని, నిధులు దుర్వినియోగం అయ్యాయని, పంచాయతీ కార్యదర్శి సభ్యులను పక్కదారి పట్టిస్తూ కొంతమంది వ్యక్తులతో చేతులు కలిపి ప్రజా ధనమును దుర్వినియోగం చేశారని సమావేశాలు నిర్వహిస్తున్నారు కానీ నిధులకు సంబంధించిన ఊసు మాత్రం సమావేశంలో ఎప్పుడూ చెప్పడం లేదన్నారు. ఇదే విషయమై ఇటీవల జరిగిన సమావేశంలో గట్టిగా కార్యదర్శిని అడిగినా ఏ విధమైన సమాధానం చెప్పకపోవడం లేదని పంచాయతీ ద్వారా చేసిన పనులకు సరైన బిల్లులు లేవని విచారణ చేపట్టాలని వారు తెలియజేశారు. ఈవో పి ఆర్ డి ప్రకాష్ మాట్లాడుతూ విచారణ చేపట్టి ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములూరు సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాస్,వార్డు సభ్యులు ఎల్ఐసి సత్యనారాయణ, రెడ్డి అనంతలక్ష్మి ,తుమ్మడి రామలక్ష్మి, బాణాల లక్ష్మి, మట్ట వెంకటేష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు



# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ఆయుధ పూజ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

విజయదశమి పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరయి ఆయుధ భాండాగారం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుర్గామాతకుతో పాటు ఆయుధాలతో పాటు యం.టి విభాగంలో పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఆవరణలోని శమీ వృక్షానికి పూజలు చేసి. అధికారులు, సిబ్బంది కి శమీపత్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. చివరగా పోలీస్ కమిషనర్ య. టి విభాగంలో పోలీస్ కమిషనర్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈస్ట్ డీసీపీ అంకిత్ కుమార్, క్రైం డీసీపీ గుణ శేఖర్ అదనపు డీసీపీలు,రవి సురేష్ కుమార్,శ్రీనివాస్, ఏ. ఎస్పీ శుభం, ఏసీపీలు నాగయ్య, మధుసూదన్, అనంతయ్య, సురేంద్ర,, ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, ఆర్. ఎస్. ఐ లతో తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సహకార చట్టాలపై నూతన పాలకవర్గాలు అవగాహన కలిగి ఉండాలి

### - పిఎసిఎస్ అధ్యక్షుల అవగాహన శిబిరాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నూతనంగా ఎంపిక కాబడిన అధ్యక్షులు బోర్డు డైరెక్టర్లకు సహకార చట్టాలపై అవగాహన సదస్సును శుక్రవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇన్చార్జి కోన తాతారావు అధ్యక్షతన నిర్వహించిన సహకార చట్టాలపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ 1964 సహకార చట్టంపై పిఎసిఎస్ అధ్యక్షులు పూర్తి అవగాహన కలిగి రైతాంగానికి మేలు చేయాలని సూచించారు. విశాఖ ఉమ్మడి జిల్లాలో 98 సహకార సంఘాలలో 4,56,000 మంది రైతాంగం సభ్యత్వం కలిగి ఉన్నారని తెలిపారు. రూ. 1000 కోట్లు డిపాజిట్లు, రూ. 1600 కోట్లు వివిధ రుణాలుగా 200600 కోట్లు టర్నోవర్ కలిగిన ఆర్థిక పరుపుష్టి కలిగిన సహకార వ్యవస్థ అని తెలియజేశారు. స్వాతంత్రం రాక ముందు నుండే గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం ఆర్థిక పరిపుష్టి, మేలు చేసేందుకు ప్రాథమిక సహకార సంఘాలు ఏర్పడ్డాయి అని తెలిపారు. ఈ ఏడాది ఉమ్మడి విశాఖ జిల్లాలో 98 సొసైటీలకు గాను 30 సొసైటీల్లోనే యూరియా అమ్మకాలు నిర్వహించారని, మిగిలిన వాటిలో కూడా లైసెన్సులు పునరుద్ధరించుకొని,... రైతాంగానికి అవసరమైన యూరియా, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, పురుగుల మందు పిచికారికి అత్యాధునిక డ్రోన్లు కొనుగోలు చేసి రైతాంగానికి మేలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రైతాంగానికి అవసరమైన ఫసల్ బీమా యోజన ధాన్యం సేకరణ వంటి కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, తహసిల్దార్ ఏ.రామారావు, ఎంపీడీవో ఆంజనేయులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారులు, సీఈవోలు పాల్గొన్నారు.





# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వ్యవసాయ పరికరాల మీద జీఎస్టీ తగ్గింపు రైతులకు మేలుకలుగుతుందని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు శుక్రవారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు రైతులతో కలిసి మున్సిపల్ కార్యాలయం నుండి టాక్టర్ పై ఇందిరమ్మ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతులకు ప్రజలకు జీఎస్టీ తగ్గిన వస్తువులపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల యొక్క స్పేర్ పార్ట్స్, బయో పురుగుమందులు, సూక్ష్మ ఎరువులు,డ్రిప్ ఇరిగేషన్ వస్తువులు, తుంపర సేద్యం వస్తువులు, నాగళ్ళు,గొర్రెలు కోత యంత్రాలు,నూర్పిడి యంత్రాలు వీటన్నిటిపై జిఎస్టి తగ్గించడం జరిగిందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు స్వాధినియోగం చేసుకోవాలన్నారు. ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు వల్ల రైతుకు ఆర్థిక భారం తగ్గి కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్ కొవ్వూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ,పెనమాక జయరాజు వేమగిరి వెంకట్రావు మున్సిపల్ కమిషనర్ జి. సందీప్ కొవ్వూరు ఏడి ఏ సిహెచ్ శ్రీనివాస్ రావు , హార్టికల్చర్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికార, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# జీఎస్టీ ప్రచారంలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్

## దీపావళి పండుగకు ముందుగా భద్రతా ప్రమాణాల తనిఖీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు జిల్లా జాయింట్ కలెక్టర్, జీఎస్టీ నోడల్ అధికారి వై. మేఘ స్వరూప్ శుక్రవారం కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామంలో జీఎస్టీ తగ్గింపుపై ఇంటింటి కి వెళ్లి ప్రచారము చేశారు. గ్రామస్తులతో మాట్లాడుతూ జీఎస్టీ తగ్గించడం 375 వస్తువులు రేట్లు తగ్గాయని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం దీపావళి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నవాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకు లభించే ప్రయోజనాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. వివిధ రకాల ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేయడం ద్వారా ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.దీపావళి పండుగ సందర్భంగా గోదాములను సందర్శించి, అక్కడి భద్రతా ప్రమాణాలను ఫైర్ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌తో పాటు తహసిల్దార్ లు ఎమ్ మెరికమ్మ, ఎమ్. దుర్గా ప్రసాద్, కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు, ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# సచివాలయం మార్చవద్దంటూ కౌన్సిలర్ నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రజలకు గాని వార్డు కౌన్సిలర్ కు గాని ఎటువంటి సమాచారం లేకుండా సచివాలయాన్ని వేరే ప్రాంతానికి తరలించడం దుర్మార్గపు చర్య అని ఐదవ వార్డ్ కౌన్సిలర్ మద్దిపట్ల సాయి గీత ఆరోపించారు. కొవ్వూరు పట్టణంలోని ఐదు ఆరు ఏడు వార్డులకు సంబంధించి ఐదవ వార్డు గోదావరి గట్టు సుబ్రమణ్య స్నాన ఘట్టం సమీపంలో ఉన్నటువంటి మూడవ సచివాలయాన్ని వేరే వార్డులోకి తరలించడం పట్ల ఐదో వార్డులోని ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వార్డు సచివాలయం వద్ద నిరసన చేపట్టారు ఈ సందర్భంగా వాటి కౌన్సిలర్ మద్దిపట్ల సాయగీత మాట్లాడుతూ సచివాలయం భవనం నీరు కారుతుందని చిన్న కారణంతో వార్డులో వేరే భవనం చూసినప్పటికీ దానిని తిరస్కరించి వేరే వార్డులోకి సచివాలయ భవనాన్ని తరలించడం సరికాదని ఈ నిర్ణయం ఇలాగే కొనసాగితే వార్డులోని ప్రజలు తో కలిసి నిరసన చేపట్టడం జరుగుతుందని తెలిపారు కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ గ్రంధి సందీప్ కు సచివాలయం మార్పు వద్దంటూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడూరు శివరామకృష్ణ వైసీపీ పట్టణ అధ్యక్షులు చిత్తూరు అన్నవరం మద్దిపట్ల దొరబాబు వార్డు లోని ప్రజలు పాల్గొన్నారు




# సుపోషిత్ భారత్ సక్షం భారత్ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పోషకాహార వారోత్సవాలలో భాగంగా కొవ్వూరు అర్బన్ పరిధిలో గల ఫస్ట్ అండ్ సెకండ్ సెక్టార్లలో ఫస్ట్ వార్డ్ 13వ వార్డు నందు సుపోషిత్ భారత్ సక్ష%శీ% భారత్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సూపర్వైజర్ విజయలక్ష్మి ఉదయభాను ఏఎన్ఎం ఎంఎస్కే గర్భవతులు బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సూపర్వైజర్ ఉదయభాను మాట్లాడుతూ మనం ఎదుర్కొనే సమస్యలలో ఊబకాయం ప్రధానంగా ఉంటుంది ఒబకాయం అంటే ఏమిటి దీనికి ఎక్కువగా ఎవరు గురి అవుతున్నారు కంట్రోల్ చేయాలంటే ఎటువంటి అలవాట్లు పిల్లలకు అలవాటు చేయాలి అనే అంశం గురించి చెప్పడం జరిగింది పిల్లలకు చిన్నప్పటి నుంచి మంచి ఆహారపు అలవాట్లను పెద్దలు నేర్పించాలి జంక్ ఫుడ్స్ ప్యాకెట్ ఫుడ్స్ ఐస్ క్రీమ్స్ కూల్ డ్రింక్స్ క్స్ మొదలగు వాటిని అవాయిడ్ చేయాలి. పిల్లలు ఎక్కువగా ఇటువంటి చిరుతిళ్ళకి అలవాటు పడితే ఊబకాయం అనేది వచ్చేస్తుంది ఇంటిదగ్గర వండినటువంటి ఆహారాన్ని పిల్లలు తినేలా చూడాలి అట్లాగే స్నాక్స్ కి జంక్ ఫుడ్ బదులుగా ఫ్రూట్స్ జామ అరటి బొప్పాయి నారింజ నిమ్మ లో కాస్ట్ లో కూడా మంచి ఫుడ్ తీసుకునేలా పిల్లలకి అలవాటు చేయాలి. అది వారి దినచర్యలో భాగంగా ఉండాలి అలాగే నడవడం సైక్లింగ్ యోగ ఎక్సర్సైజెస్ పిల్లలతో చేయిస్తూ ఉండాలి. ప్రతి ఒక్కరూ వీటిని ఆచరిస్తూ ఉంటే ఉబకాయం అనేది దరిచేరకుండా ఉంటుంది అట్లాగే కమ్యూనిటీ బేసిడ్ ఈవెంట్స్ ని ప్రతి అంగన్వాడీలో కూడా నిర్వహించాలి పురుషులను కూడా పై అన్నింటిలోనూ భాగస్వామ్యం చేయాలని తెలియజేయడం జరిగినది



# సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా చెట్టి పాల్గుణ పలువురు హర్షం

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

ఇటీవల వైసీపీ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా అరకులోయ మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు నియమించడంపట్ల డుంబ్రిగుడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డుంబ్రిగుడ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శుక్రవారం అరకులోయ ఎంపీ గుమ్మ తనుజారాణితో పాటు వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్రావు, మాజీ మండల అధ్యక్షుడు సిహెచ్ మల్లేష్ ఇతర నాయకులతో కలిసి ఆయన నివాసం వద్దకు వెళ్లి శుభకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఫాల్గుణ మాట్లాడుతూ పార్టీ పట్ల విదేయులై ఉన్నప్రతి ఒక్కరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సుముఖత స్థానం ఉంటుందని అన్నారు. తనపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్సి బొత్స సత్యనారాయణకు, జిల్లా ఇన్ చార్జీ కురసాల కన్నబాబుకు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్కు ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా గుంటసీమ, అడ్డుమండ సర్పంచ్లు గుమ్మ నాగేశ్వరరావు, గుమ్మ శ్యామ్సుందర్, డుంబ్రిగుడ మండల నాయకులు బురిడి మోహన్, బాకా సింహాచలం పార్టీ మండల ఉపాధ్యక్షుడు గణపతి, మాజీ ఎంపీటీసీ మహదేవ్ పాల్గొన్నారు.



# సాయిబాబా మందిరంలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**మార్కాపురం అక్టోబరు 3 నీలగిరివార్త: ప్రతినిధి**

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్‌లో వెలసిన శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. ఉదయం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, మధ్యాహ్నం ప్రత్యేక హారతులు సమర్పించబడ్డాయి.ఈ సందర్భంగా మార్కాపురం డి.ఎస్.పి. యు. నాగరాజు ప్రత్యేక అతిథిగా హాజరై, భక్తులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి గురువారం భక్తులకు మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం శాశ్వతంగా అందించనున్నట్టు, అలాగే ప్రతిరోజూ బీదలకు అన్నదానం కొనసాగుతుందని మందిర వ్యవస్థాపక కార్యదర్శి గోపాలుని హరిహరరావు తెలిపారు.సాయినాధుని మహాసమాధి అయిన సమయమైన మధ్యాహ్నం 2.30కి బాబాకు అఖండ నక్షత్ర హారతులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం సమాధిమందిరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, భారీగా భక్తులు హాజరై దర్శించుకున్నారు.దసరా నవరాత్రులను పురస్కరించుకుని మందిరంలోని శివాలయంలో తొమ్మిది రోజులపాటు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలను వై. ధనలక్ష్మి (రిటైర్డ్ సిడిపిఓ) పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ప్రకాశం జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ సంఘ అధ్యక్షుడు(ఏ పి యూ డబ్ల్యూ జే)ఎన్ వి రమణ, సభ్యుడు గోపాలుని నరసింహారావు, మందిర అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, కోశాధికారి పి.వి.ఎల్.ఎన్.వి. నాగరాజు, జాయింట్ సెక్రటరీ కరీం బాషా, చల్లా పవన్, కమిటీ సభ్యులు గూటురి రంగ ప్రసాద్, పాలగిరి వెంకటేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు, విజయ్, కృష్ణమోహన్, మధు, సాయిబాబా, గోపిశెట్టి కొండయ్య, సుబ్బారావు, రమణారెడ్డి, మహిళా సంఘ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాలను మందిర మేనేజర్ సతీష్ నాయుడు సమర్థవంతంగా పర్యవేక్షించారు.



# జుత్తాడ గ్రామంలో జిల్లా మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలలోని జుత్తాడ గ్రామంలో నిర్వహిస్తున్న ఎడిస్ లార్వా సర్వే నిర్వహణ పై జిల్లా మలేరియా అధికారి గురించి జుత్తాడ గ్రామం లో జిల్లా మలేరియా అధికారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గ్రామంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు గురించి, దోమల నివారణ పై సిబ్బంది జాగ్రత్తగా పని చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గ్రామం లో పర్యటించి సర్పంచ్, పంచాయతీ గ్రామ పెద్దలతో సమావేశం అయ్యి వారికి డెంగ్యూ, మలేరియా మరియు చికెన్ గున్యా వ్యాధులు గురించి అవగాహన,... వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి దొరతో పాటు, ఏ.ఎమ్.ఓ. సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ఎస్.వి.రమణ, సింహాచలం, త్రిమూర్తులు హెల్త్ అసిస్టెంట్ నాని, ఎ. ఎన్. ఎమ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# శాత్రాజుపల్లిలో ఘనంగా విజయదశమి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ మున్సిపల్ లో విలీన గ్రామమైన శాత్రాజుపల్లిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలను నిర్వహించారు ఈ వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం,మాజీ కౌన్సిలర్ జయ సలీం,సంఘ అధ్యక్షులు గుడిసె మనోజ్, గుడిసె మనోజ్ కుమార్, మెట్ట దేవానంద్ కొమురయ్య, పవన్ కుమార్ టిఆర్ఎస్ 2 వార్డ్ అధ్యక్షులు గుడిసె అనిల్,జర్నలిస్ట్ గుడిసె కిషన్,కాంగ్రెస్ నాయకులు, గుడిసె పవన్ కుమార్ గుడిసె కరుణాకర్, గుడిసె ప్రభాకర,దాసరి ప్రవీణ్, మల్లారం తిరుపతి,రెండు మిద్దెలు సురేష్,బండ మహేందర్, అక్కెనపల్లి ప్రదీప్,పోత్తూరు స్వామి, గుడిసె అక్షయ్,చందు, లింగంపల్లి లక్ష్మీరాజ్యం గుడిసె పురుషోత్తం దీపక్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామ అభివృద్ధి పనులకు సొంత నిధులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో గ్రామ అభివృద్ధి పనులకు సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ. ఐ. పంగిడి గ్రామంలో సొంత నిధులతో గౌడ కమిటీ హాల్ ప్రగణంలో పంచాయతీ వాటర్ లైన్ వేయించారు.రానున్న రోజుల్లో భక్తులకు స్వామిలకు స్నానం చేయడానికి కమ్యూనిటీ హాల్ దగ్గరకు పైప్ లైన్ పలు అభివృద్ధి పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మెంబర్ బొల్లా నాగరాజు ఫస్ట్ వార్డ్ నెంబర్ కామన బుల్లి రాజు ఐ టి డి పి సిరిబొమ్మల నరేష్ కొనకళ్ళ రాజేష్ ఆతుకూరి నాగేంద్ర కామనసాయి బెజవాడ సురేష్ అత్తిలి యేసు వీరమల్ల సత్యనారాయణ చిటికెన సత్యనారాయణ కోమటి సత్యనారాయణ కోమటి దుర్గాప్రసాద్ మారిశెట్టి గోవిందరాజు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కొనకనమిట్ల నూతన ఎస్ఐగా బి. శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరణ

**మార్కాపురం అక్టోబరు 3,నీలగిరివార్త ప్రతినిధి:**




ప్రకాశం జిల్లా, కొనకనమిట్ల: కొత్త ఎస్ఐగా నియమితులైన బి. శ్రీకాంత్ శుక్రవారం రోజున తన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ప్రభాకర్ రెడ్డిను విఆర్‌కు బదిలీ చేయగా, రైల్వే ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.శ్రీకాంత్ గతంలో మార్కాపురం, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు వంటి పోలీస్ స్టేషన్లలో విశిష్టంగా విధులు నిర్వహించిన అనుభవం కలిగి ఉన్నారు. ప్రజలతో సౌహార్దంగా, సమర్థవంతంగా వ్యవహరించే అధికారిగా ఆయనకు మంచి పేరుంది. ఎక్కడ పనిచేసినప్పటికీ స్థానిక ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరచుకునే తీరు ఆయన ప్రత్యేకతగా నిలిచింది.